## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882


# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:38 | volume:1 ,Issue:38 | గురువారం 04 సెప్టెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## టబ్బుల్లో వరదనీటిని నిల్వ చేయమన్న



**–పాక్ మంత్రి వ్యాఖ్యలపై చర్చల దుమారం...**

పాకిస్థాన్‌ను భారీ వరదలు విస్తృతంగా ప్రభావితం చేస్తున్నాయి. లక్షల మందిని ఇబ్బందులు పెట్టుతున్న ఈ విపత్తుపై పాక్ రక్షణ మంత్రి ఖవాజా మహమ్మద్ ఆసిఫ్ ఆశ్చర్యకర వ్యాఖ్యలు చేశారు. వరదనీటిని శాపం కాకుండా అదృష్టంగా చూడాలని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు నీటిని వృథా పోనివ్వకుండా ఇంటి వద్ద టబ్‌లు, కంటెయినర్లలో నిల్వ చేసుకోవాలని ఆయన సలహా ఇచ్చారు. పంజాబ్ సహా పాక్‌లోని అనేక ప్రావిన్సుల్లో రికార్డు స్థాయిలో వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే 2వేలకుపైగా గ్రామాలు వరదలతో మునిగిపోయాయి. లక్షలాది మంది ఇళ్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. ఒక్క పంజాబ్‌లోనే సుమారు 7లక్షల మంది పునరావాసం పొందినట్లు అంచనా. పాక్ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ వివరాల ప్రకారం జూన్ 26 నుంచి ఆగస్టు 31 మధ్యకాలంలో వరదల కారణంగా 854 మంది ప్రాణాలు కోల్పోగా, 1100 మందికి పైగా గాయపడ్డారు. ప్రభుత్వ సహాయ చర్యలు ఆలస్యం కావడంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ఒక స్థానిక మీడియా ఛానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ.. "ప్రజలు నిరసనలకు దిగే బదులు, ముందు ఆ నీటిని సేకరించుకోవాలి. ఇంట్లో ఉన్న టబ్‌లు, కంటెయినర్లలో నీటిని నిల్వ చేస్తే భవిష్యత్తులో ఉపయోగపడుతుంది. ఈ వరదనీటిని శాపం కాదని, ఒక అవకాశంగా చూడాలి" అని అన్నారు. అంతేకాకుండా పెద్ద ప్రాజెక్టుల కోసం దశాబ్దాల తరబడి ఎదురుచూడకుండా, త్వరగా పూర్తయ్యే చిన్న డ్యామ్‌లు నిర్మించుకోవడం మంచిదని సూచించారు. నీటిని వృథా చేయకుండా నిల్వ చేసుకోవడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు.

## హరీష్‌రావు టార్గెట్‌గా ఎమ్మెల్సీ కవిత మీడియా సమావేశం




హరీష్‌రావు టార్గెట్‌గా ఎమ్మెల్సీ కవిత మీడియా సమావేశం నిర్వహించి మరీ తీవ్ర విమర్శలు గుప్పించారు. 'రేపు కేటీఆర్‌కు ఇదే జరుగుతుంది.. కేసీఆర్‌కు ఇదే జరుగుతుంది. సీఎం రేవంత్, హరీష్‌రావు ఒకే విమానంలో ప్రయాణించారు. రేవంత్ కాళ్లు హరీష్‌రావు పట్టుకున్నాకే ఈ కుట్రలు మొదలయ్యాయి. హరీష్‌రావుకు పాల వ్యాపారం ఉండేది. అధికారంలోకి రాగానే హాస్టళ్లకు పాలు సరఫరా చేశారని ఆరోపణలున్నాయి. రూ.లక్ష కోట్ల కుంభకోణం జరిగిందని రేవంత్ అంటారు.. కానీ హరీష్‌రావు గురించి మాట్లాడరు.. కేసీఆర్‌ను మాత్రమే టార్గెట్ చేస్తారు. కేసీఆర్‌పై సీబీఐ విచారణ వచ్చిందంటే.. అందుకు కారణం హరీష్‌రావు, సంతోష్‌రావే.' అంటూ కవిత ఆరోపించారు. 'కేసీఆర్‌తో మొదటి నుంచి హరీష్‌రావు లేరు. టీడీపీ నుంచి బయటకు వచ్చే సమయంలో కూడా.. ఎందుకు ఈ నిర్ణయం అంటూ హరీష్‌రావు ప్రశ్నించారు. హరీష్‌రావు ట్రబుల్ షూటర్ కాదు.. డబుల్ షూటర్. కేసీఆర్‌కు హరీష్‌రావు కట్టప్ప లాగా అంటారు.. హరీష్‌రావు ఒక దశలో తన పక్కన ఎమ్మెల్యేలను పెట్టుకోవాలని చూశారు. నా ప్రాణం పోయినా కేసీఆర్‌కు అన్యాయం జరగనివ్వను. నాపై ఇన్ని కుట్రలు, ఇన్ని అవమానాలు అవసరమా? ఎన్నో జన్మల పుణ్యముంటే కేసీఆర్‌కు కూతురిగా పుట్టా. కేసీఆర్‌ను, పార్టీని నేనెందుకు ఇబ్బంది పెట్టాలనుకుంటా? అధికారంలో ఉన్నా.. లేకున్నా.. నేను ఒకేలా ఉన్నా. అధికారంలో ఉన్నా.. నన్ను ప్రతిపక్ష ఎంపీగానే చూశారు. ఆరడుగుల బుల్లెట్టే నన్ను గాయపరిచింది.' అంటూ కవిత తన ప్రెస్ మీట్ లో ఆద్యంతం హరీశ్ రావుని టార్గెట్ చేశారు.' వీళ్లే ఇతర రాష్ట్రాలకు వెళ్తారు.. కుట్రలు చేస్తారు. వీరివల్లే విజయశాంతి, మైనంపల్లి, ఈటల సహా ఎంతోమంది పార్టీని వీడారు. ఉప ఎన్నికల్లో ఈటలను హరీష్‌రావే దగ్గరుండి గెలిపించారు. ఈ విషయాలను కేటీఆర్ గుర్తించాలి. నాకు పదవులపై ఆశ లేదు.. బయటకు వచ్చేశా. ఇప్పటికైనా హరీష్‌రావు నక్కజిత్తులను కేటీఆర్ గమనించాలి. హరీష్‌రావు చెవిలో జోరిగా లాంటివారు. పార్టీలో జరిగే తప్పులన్నీ రామన్నపై మోపుతున్నారు. దళితులు మరణించిన అంశంలో కూడా రామన్ననే డామినేట్ చేశారు. కేటీఆర్‌ను ఓడించేందుకు ప్రత్యర్థులకు హరీష్‌రావు డబ్బు పంపారు.' అంటూ కవిత.. హరీశ్ రావు మీద తీవ్ర ఆరోపణలు గుప్పించారు.

## పేదల గూడెంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం



**–పేదోళ్ల గుండెల్లో ఇందిరమ్మ స్థానం సంపాదించుకున్నారు....**

**భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా సెప్టెంబర్ 3 (మనవార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గృహనిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి, మెహబూబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, అశ్వరావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వేంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య,కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగామయి తదితరులు ముఖ్యమంత్రితో పాటు పాల్గొన్నారు.

మిగితా 7లో...

## బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు
## ఈ విషయాలు ఎందుకు మాట్లాడలేదు



బీఆర్ఎస్ లో ఉన్నప్పుడు ఈ విషయాలు ఎందుకు మాట్లాడలేదని కవితను రఘునందన్ రావు ప్రశ్నించారు. హరీశ్ రావు దుబ్బాకకు అన్యాయం చేశారని ఆరోపించారు. సంతోష్ ఆస్తులపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. దుబ్బాకకు హరీశశ్ రావు అన్యాయం చేశారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. బుధవారం ఆయన హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడారు. తాను ఎవరి దయాదాక్షిణ్యాలతో ఎంపీగా గెలవలేదన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రావుపై ఏసీబీ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. పార్టీలో ఉన్న సమయంలో ఈ ఎమ్మెల్సీల గురించి కవిత ఎందుకు మాట్లాడలేదో చెప్పాలన్నారు. నగర శివార్లలో జరిగిన ల్యాండ్ కన్వర్షన్ చేసిన భూముల విషయం కూడా చెబితే బాగుండేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, హరీశ్ రావు ఒకే విమానంలో ప్రయాణించారని తాను గతంలోనే చెప్పానని ఆయన అన్నారు. కవిత చెప్పిన విషయాల్లో కొత్తదనం ఏమీలేదన్నారు. గతంలో తాను బీఆర్ఎస్ లో ఉన్న సమయంలో దుబ్బాకలో ఓడిపోవడానికి కారణం ఏంటో కేసీఆర్ కు చెప్పానని ఆయన గుర్తు చేశారు. గతంలో నార్సింగి టాస్క్ ఫోర్స్ డీసీపీగా పనిచేసిన ఓ అధికారి అనేక అరాచకాలు చేశారని ఆయన ఆరోపించారు. ఈ విషయాలు మీడియా సమావేశంలో కవిత చెబితే బాగుండేదన్నారు. అతడి ద్వారానే సంతోష్ సెటిల్ మెంట్లు చేశారని ఆయన అన్నారు. సంతోష్ ఆస్తులపై విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సుమారు రెండేళ్లుగా కాలయాపన చేసిందని ఆయన విమర్శించారు.

## దేశీయంగా తయారైన తొలి మైక్రోప్రాసెసర్



**–'విక్రమ్ 3201' ఆవిష్కరణ..**

న్యూఢిల్లీ: సాంకేతిక రంగంలో స్వయం సమృద్ధి దిశగా భారత్ మరో భారీ ముందడుగు వేసింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ పూర్తిగా దేశీయ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 'విక్రమ్ 3201' అనే 32–బిట్ మైక్రోప్రాసెసర్‌ను మంగళవారం ఆవిష్కరించింది. 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్య సాధనలో ఇది ఒక కీలక మైలురాయిగా నిలవనుంది. ఢిల్లీలో జరిగిన సెమీకండక్టర్ పరిశ్రమల సమావేశంలో ఈ చిప్‌ను కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రధాని నరేంద్ర మోదీకి అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని, ఈ మైక్రోచిప్‌లను 'డిజిటల్ డైమండ్స్'గా అభివర్ణిస్తూ, భవిష్యత్ ప్రపంచం చిప్‌ల ఆధారంగానే నడుస్తుందని స్పష్టం చేశారు. 'విక్రమ్ 3201' ప్రాసెసర్‌ను ప్రత్యేకంగా అంతరిక్ష ప్రయోగాల కోసం రూపొందించారు. ఇది అంతరిక్షంలోని అత్యంత కఠినమైన వాతావరణాన్ని, అంటే తీవ్రమైన ఉష్ణోగ్రతలను, అధిక రేడియేషన్‌ను సైతం తట్టుకోగలదు. అంతరిక్ష, ఏరోస్పేస్ రంగాల్లో అత్యంత విశ్వసనీయమైన 'ఆడా' ప్రోగ్రామింగ్ భాషకు ఇది సపోర్ట్ చేస్తుంది. ఇదివరకే ఉన్న 16–బిట్ 'విక్రమ్ 1601' చిప్‌కు ఇది అధునాతన వెర్షన్. పంజాబ్‌లోని మొహాలీలో ఉన్న సెమీకండక్టర్ లాబొరేటరీ (%ాజూ%)లో 180 నానోమీటర్ల టెక్నాలజీతో ఈ చిప్‌ను తయారు చేశారు. ఇప్పటికే పీఎస్ఎల్‌వీ–సీ60 మిషన్‌లో దీనిని విజయవంతంగా పరీక్షించడం ద్వారా దీని పనితీరును నిర్ధారించారు. ఈ చిప్‌తో పాటు అవసరమైన సాఫ్ట్‌వేర్ టూల్స్‌ను కూడా ఇస్రోనే అభివృద్ధి చేయడం విశేషం. దీనివల్ల విదేశీ ఎలక్ట్రానిక్స్‌పై ఆధారపడాల్సిన అవసరం గణనీయంగా తగ్గుతుంది. ఈ మైక్రోప్రాసెసర్ కేవలం అంతరిక్ష ప్రయోగాలకే పరిమితం కాదు. రక్షణ, ఏరోస్పేస్, ఆటోమోటివ్ వంటి కీలక రంగాల్లో కూడా దీనిని వినియోగించుకోవచ్చు. ఈ ఆవిష్కరణతో భారత్ సెమీకండక్టర్ల తయారీలో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని, తైవాన్, అమెరికా వంటి దేశాలతో పోటీ పడుతూ ప్రపంచంలోనే సెమీకండక్టర్ హబ్‌గా ఎదిగేందుకు ఇది దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## దేశీయంగా మైక్రోప్రాసెసర్
## 'విక్రమ్ 3201' ఆవిష్కరణ




న్యూఢిల్లీ: సాంకేతిక రంగంలో స్వయం సమృద్ధి దిశగా భారత్ మరో భారీ ముందడుగు వేసింది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ పూర్తిగా దేశీయ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన 'విక్రమ్ 3201' అనే 32–బిట్ మైక్రోప్రాసెసర్‌ను మంగళవారం ఆవిష్కరించింది. 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్య సాధనలో ఇది ఒక కీలక మైలురాయిగా నిలవనుంది. ఢిల్లీలో జరిగిన సెమీకండక్టర్ పరిశ్రమల సమావేశంలో ఈ చిప్‌ను కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రధాని నరేంద్ర మోదీకి అందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని, ఈ మైక్రోచిప్‌లను 'డిజిటల్ డైమండ్స్'గా అభివర్ణిస్తూ, భవిష్యత్ ప్రపంచం చిప్‌ల ఆధారంగానే నడుస్తుందని స్పష్టం చేశారు. 'విక్రమ్ 3201' ప్రాసెసర్‌ను ప్రత్యేకంగా అంతరిక్ష ప్రయోగాల కోసం రూపొందించారు. ఇది అంతరిక్షంలోని అత్యంత కఠినమైన వాతావరణాన్ని, అంటే తీవ్రమైన ఉష్ణోగ్రతలను, అధిక రేడియేషన్‌ను సైతం తట్టుకోగలదు. అంతరిక్ష, ఏరోస్పేస్ రంగాల్లో అత్యంత విశ్వసనీయమైన 'ఆడా' ప్రోగ్రామింగ్ భాషకు ఇది సపోర్ట్ చేస్తుంది. ఇదివరకే ఉన్న 16–బిట్ 'విక్రమ్ 1601' చిప్‌కు ఇది అధునాతన వెర్షన్. పంజాబ్‌లోని మొహాలీలో ఉన్న సెమీకండక్టర్ లాబొరేటరీలో 180 నానోమీటర్ల టెక్నాలజీతో ఈ చిప్‌ను తయారు చేశారు. ఈ ఆవిష్కరణతో భారత్ సెమీకండక్టర్ల తయారీలో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని, తైవాన్, అమెరికా వంటి దేశాలతో పోటీ పడుతూ ప్రపంచంలోనే సెమీకండక్టర్ హబ్‌గా ఎదిగేందుకు ఇది దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## కవితను తీరు పట్ల కేసీఆర్ పార్టీ నేతల వద్ద తీవ్ర అసంతృప్తి..!




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కవిత విషయం చర్చనీ అంశంగా మారింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారంటూ తన కూతురు కవితను బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేసిన కేసీఆర్.. ఆమె తీరు పట్ల పార్టీ నేతల వద్ద తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కవితను సస్పెండ్ చేసే ముందు ఫాంహౌసలో ముఖ్యనేతలతో నిర్వహించిన సమావేశంలో కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. "కవితకు ఏం తక్కువ చేశాను? నిజామాబాద్ ఎంపీగా పోటీ చేసే అవకాశమిచ్చి గెలిపించుకున్నాం. రెండోసారీ చాన్స్ ఇచ్చాను. ఎంపీగా ఓడిపోతే ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాను. కాగా, కవితను సస్పెండ్ చేయడం వల్ల భవిష్యత్తులో ఇంకెవరూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడరని, ఎంతటి వారినైనా సస్పెండ్ చేస్తారనే భయం కలుగుతుందని కొందరు నేతలు కేసీఆర్‌తో అన్నట్లు తెలిసింది. కవితను సస్పెండ్ చేయని పక్షంలో అనేక మంది పార్టీలో ఉంటూ పార్టీకే నష్టం కలిగించేలా వ్యవహరిస్తారని చర్చకు వచ్చినట్లు సమాచారం. అంతేకాకుండా కేసీఆర్ కూతురి విషయంలో ఏకపక్షంగా ఉంటున్నారని ప్రచారం పెరుగుతుందని, సస్పెండ్ చేస్తే వ్యతిరేకంగా పనిచేసే వారికి హెచ్చరికగా ఉండడంతో పాటు గతంలో చెప్పిన విధంగా పార్టీయే తన కుటుంబంగా కేసీఆర్ భావించారని ప్రజల్లో ప్రచారం జరుగుతుందని భావించినట్లు తెలిసింది. ఇటీవల కవిత 'లిల్లీపుట్' అంటూ వ్యాఖ్యానించిన నేత.. ఆమెను బహిష్కరిస్తేనే పార్టీకి మంచిదని చెప్పినట్లు సమాచారం. నేతలందరి అభిప్రాయాలు విన్న కేసీఆర్.. చివరికి కవితపై వేటు వేయాలన్న నిర్ణయానికి వచ్చారు.

## నందికంటి శ్రీధర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ గ్రహీత నర్ల సురేష్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 3 మన వార్త** : అల్వాల్ సర్కిల్ లోని బిఆర్ ఎస్ పార్టీ నాయకుడు,ఎంబిసి డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు డాక్టర్ నర్ల సురేష్ మాట్లాడుతూ. పేదల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తూ, కార్యకర్తలకు మార్గదర్శనం చేస్తూ, నాయకులను ప్రోత్సహిస్తూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడుతున్న శ్రీధర్ నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉన్నత పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నర్ల సురేష్ శాలువా,మెమొంటోతో నందికంటి శ్రీధర్ ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పవన్, రమేష్ రాజు, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, సతీష్, ధనరాజ్, సులోచన, శ్రీదేవి తదితర బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీసాయి రుక్మిణి అపార్ట్‌మెంట్స్‌లో వినాయక నిమజ్జనం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 3 మన వార్త** : పాత అల్వాల్ జ్యోతి నగర్‌లోని శ్రీ సాయి రుక్మిణి అపార్ట్‌మెంట్స్ వద్ద వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. పండుగ వేడుకల్లో భాగంగా అపార్ట్‌మెంట్ వాసులు సమిష్టిగా గణపతి నవరాత్రులను జరుపుకున్నారు. ఆ తరువాత నిన్న సాయంత్రం గణేష్ నిమజ్జనం కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. పిల్లలు, పెద్దలు కలిసి భక్తిగీతాలు పాడుతూ, నినాదాలు చేస్తూ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్నారు. పర్యావరణానికి హాని కలగకుండా, సహజసిద్ధమైన క్లే విగ్రహంను ఏర్పాటు చేసి నిమజ్జనం చేయడం విశేషం. ఈ కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ నివాసులు అందరూ కలసి పాల్గొని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. స్థానికులు మాట్లాడుతూ ఇలాంటి పండుగలు అందరినీ ఒకే కుటుంబంలా కలిపి ఉంచుతాయి. పిల్లలు కూడా సాంస్కృతిక సంప్రదాయాలను నేర్చుకుంటారు అని తెలిపారు.

## జిల్లాలో సి ఎస్ సి..ఐ సి టి సెంటర్ల ప్రారంభం...



**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ , యాదాద్రి భువనగిరి జిల్లా ఆద్వర్యములో సిఎస్సి-ఎస్పివి , సీఎస్ఈ ఇ-గవర్నెన్స్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ , మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ఐటి , భారత ప్రభుత్వం , సెర్ప్ గ్రామీణ పేదిరిక నిర్మూలన సంస్థ సహకారముతో ఇందిరా మహిళా శక్తి మోడల్ సిఎస్సి , ఐసిటి సెంటర్లను జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయములో , తహశీల్దార్ కార్యాలయం , భువనగిరి నందు రెండు సెంటర్లలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , భువనగిరి శాసన సభ్యులు కుంభం అనీల్ కుమార్ రెడ్డి లతో కలసి ప్రారంభించినారు. పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ కార్యక్రమం ద్వారా ఎస్ హెచ్ జి మహిళలు (స్వయం సహాయక సంఘాలు) ఆధ్వర్యంలో డిజిటల్ సేవలు , బ్యాంక్ లావాదేవీలు , ప్రభుత్వ పథకాలు గ్రామస్థాయిలో అందించబడతాయని అన్నారు. గ్రామీణ మహిళలను గ్రామ స్థాయి వ్యాపారవేత్తలుగా (వి ఎల్ ఈ ఎస్) తీర్చిదిద్దడం. డిజిటల్ సర్వీస్ సెంటర్ల ద్వారా ప్రభుత్వ సేవలు , బ్యాంకింగ్ , విద్య , ఆరోగ్యం , నైపుణ్య శిక్షణ వంటి సేవలు అందించడం. మహిళలకు స్థిరమైన ఆదాయం కల్పించడం , గ్రామీణ కుటుంబాలకు డిజిటల్ ప్రాప్తి పెంచడం. పీఎంఈజీపి , పి ఎం ఎం వై , ఎం ఎస్ ఎం ఈ , రాజీవ్ యువ వికాసం వంటి పథకాల ద్వారా మహిళలకు రుణ సాయం , వ్యాపార అవకాశాలు కల్పించడం మొదలగు కార్యక్రమాలు నిర్వహించబడుతాయని అన్నారు. భువనగిరి శాసన సభ్యులు కుంభం అనీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేయబడిన ఈ సెంటర్ల ద్వారా ప్రభుత్వ సేవలు: ఆధార్ , బిల్లులు , సర్టిఫికెట్లు , పెన్షన్లు , సంక్షేమ పథకాలు. బ్యాంకింగ్ సేవలు , అకౌంట్ ఓపెనింగ్ , డిపాజిట్లు , విత్డ్రాయల్స్ , మైక్రో-ఏటీఎం , ఇన్సూరెన్స్. సామాజిక సేవలు: డిజిటల్ లిటరసీ , నైపుణ్య శిక్షణ , సూక్ష్మ వ్యాపార సహాయం. లాంటి 830 రకాల ఆన్ లైన్ సేవలు నిర్వహించడము చాలా బాగుంది అని తెలిపారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా తీసుకున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలో మహిళా శక్తి క్యాంటీన్ , సిఎస్సి సెంటర్ , రూ. 5.00 కోట్లతో నిర్మితము అవుచున్న జిల్లా సమాఖ్య భవనము ఒకే చోట ఏర్పాటు చేసి తద్వారా మహిళలకు ఇచ్చే ప్రాదాన్యతను వివరించారు. స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు భాస్కర్ రావు మాట్లాడుతూ ఈ సద్వినియోగాన్ని ప్రజలు అందరు ఉపయోగించు కోవాలని , కలెక్టర్ స్థలము కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ మూడు యూనిట్లు మంచిగా నడిపించాలి అని మహిళా శక్తి సభ్యులకు సూచించినారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ జిల్లా సమాఖ్య భవనము , మహిళా శక్తి క్యాంటీన్ సిఎస్సి సెంటర్లకు జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయములో స్థలము కేటాయించిన జిల్లా కలెక్టర్ కి అభినందనలు తెలిపారు. ఈ రోజు రెండు సెంటర్లు ప్రారంభించిన వాటిలో నిర్వహణ గురించి కురెల్ల నవిత , ఉడుగుల దివ్య గార్లకు కేటాయించడం జరిగింది, ఈ ఇద్దరు మహిళలకు పీఎంఈజీపి కింద రుణం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శశోభారాణి , రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , సిఎస్సి వైస్ ప్రెసిడెంట్ స్టేట్ హెడ్ విగ్నేష్ సొర్న మోహన్ , సిఎస్సి రాష్ట కో ఆర్డినేటర్ కె. సునీల్ రెడ్డి , జిల్లా మేనేజర్ బుగ్గ శ్రీధర్ , మహిళా సంఘముల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహేంద్ర యూనివర్సిటీ వీసీని వెంటనే అరెస్టు చేయాలి: ఏబీవీపీ



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 3 మన వార్త** : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కూకట్‌పల్లి విభాగ్, దుండిగల్ శాఖ ఆధ్వర్యంలో మహేంద్ర యూనివర్సిటీ వైస్‌చాన్సలర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి విభాగ్ కన్వీనర్ రేగోడ్ నగేష్ మాట్లాడుతూ. మహేంద్ర యూనివర్సిటీలో ఇటీవల 6 మంది విద్యార్థులు మాదకద్రవ్యాలు (డ్రగ్స్) వాడినట్లు పరీక్షల్లో బయటపడటం అత్యంత దురదృష్టకరం. ఈ తీవ్రమైన సమస్యపై యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ మరియు యాజమాన్యం ఎలాంటి బాధ్యత వహించకపోవడం, జాగ్రత్తలు తీసుకోకపోవడం చాలా విచారకరం. పరిపాలన నిర్లక్ష్యం, భద్రతా లోపాల కారణంగానే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు కూడా వీసీ ఈ అంశంపై స్పందించకపోవడం ఆశ్చర్యకరం అని అన్నారు. అలాగే ఈ అంశంపై పూర్తిస్థాయి పోలీసు దర్యాప్తు జరగాలని, నిర్లక్ష్యానికి కారణమైన వీసీని వెంటనే అరెస్ట్ చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శులు సుమంత్, పార్ధు సారథి, అలాగే అనేక మంది ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టర్లతో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్...



**-గ్రామ పరిపాలన అధికారులుగా ఎంపికైన అభ్యర్థులు నియామక పత్రాలను పొందడానికి తగిన ఏర్పాట్లు చేయాలి...**

**-జిల్లాలోని అభ్యర్థులు తగు ఏర్పాట్లు చేసుకొవాలని సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి** గ్రామ పరిపాలన అధికారులుగా ఎంపికైన అభ్యర్థులు నియామక పత్రాలు అందుకోవడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్ సూచించారు. బుధవారం రోజు హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ లోని విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ హనుమంత రావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి , అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి లోకేష్ కుమార్ మాట్లాడుతూ భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన హైటెక్స్ లో సీఎం రేవంత్ రెడ్డి , ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం ఉచిత రవాణా సదుపాయాన్ని కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. అలాగే అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సమాచారం అందించాలని సూచించారు. వారిని హైదరాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని సూచించారు. వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కి సంబందించి 153 మంది గ్రామ పరిపాలనాధికారులుగా నియామక పత్రాలు తీసు కోనున్నారని.. ఇందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## హనుమాన్ ఆలయం వద్ద వినాయక చవితి నవరాత్రోత్సవాలు సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



**జగిత్యాల జిల్లా: సెప్టెంబర్ 3 మన వార్త ప్రతినిధి (తోవిటి వెంకటస్వామి)**

బుగ్గారం మండలంలోని సిరికొండ గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద వినాయక నవరాత్రోత్సవాలు సందర్భంగా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని వినాయక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు ఇలాంటి సేవ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తాము గణేష్ భక్తి ఆరాధన తో పాటు మానవత్వం కోసం చేసే సేవలకు మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాము అని తెలిపారు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామ పెద్దలు గ్రామ నాయకులు యూత్ సభ్యులు తాండ్ర అశోక్ రావు మిట్టపల్లి సత్యంరావు జిల్లా తిరుపతి జిల్లా లక్ష్మినారాయణ గాలిపెల్లి రాయమల్లు కుంట మహేష్ చేన్నమల్ల ప్రవీణ్ కుంట మల్లేష్ చిట్ల సురేందర్ పుట్టపాక సత్తయ్య తోవిటి వివేక్ చారిగ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి డి.ఎస్.పి జగిత్యాల



**జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 3 మన వార్త ప్రతినిధి (తౌవిటి వెంకటస్వామి)** స్థానిక ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల జగిత్యాలలో నేడు సైబర్ క్రైమ్ మోసాల పట్ల యువతకు, విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ ఎన్సిసి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఏ అశోక్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఇంటర్నెట్, సైబర్ క్రైమ్ మోసగాళ్లకు బారిన పడకుండా జాగ్రత్త కలిగి ఉండాలని తెలిపారు. అవగాహన దీనికి నివారణ అని చెప్పారు . 1930 నంబర్ కు ఫోన్ చేసి సైబర్ క్రైమ్ మోసాలను తెలుపాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీ వెంకటరమణ గారు సైబర్ క్రైమ్ డిఎస్పి జగిత్యాల విద్యార్థులకు సైబర్ క్రైమ్ మోసాలు ముఖ్యంగా రెండు రకాలు ఉంటాయని తెలిపారు. ఒకటి ఆర్థిక ,రెండవది నాన్ ఫైనాన్షియల్ మోసాలని తెలిపారు. ముఖ్యంగా యువత, మహిళలు అప్రమత్తంగా ఉండాలని మహిళలు సైబర్ క్రైమ్ మోసాల పట్ల జాగరుకత కలిగి ఉండాలని, ఎలాంటి వీడియో కాల్ కానీ మాట్లాడకూడదని, ఓటీపీ చెప్పకూడదని, కాల్స్ లిఫ్ట్ చేయకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డిఎస్పి మాట్లాడుతూ సాధారణంగా సైబర్ క్రైమ్ మోసాలు డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యూ లో చెప్పిన విధంగా ఉమెన్ వెల్త్ అనే అంశాల ఆధారంగానే జరుగుతాయని దీనిపైన అవగాహన కలిగి ఉంటే మనం ఎలాంటి వివాదాల్లోకి వెళ్లకుండా ఆర్థికపరమైన ప్రతిష్టపరమైన నష్టాన్ని దాటుకొని ముందుకు వెళ్ళవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ల్యాండ్ సర్వే ఇన్స్పెక్టర్ దేవరావు, జగిత్యాల టౌన్ సిఐ కరుణాకర్, సైబర్ క్రైమ్ ఎస్సై కృష్ణ , ఎస్సై దినేష్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆడెపు శ్రీనివాస్ ,ఎన్సిసి లెఫ్టినెంట్ అధికారి పర్లపల్లి రాజు, డాక్టర్ జివిఆర్ సాయి మధుకర్ , అంకం గోవర్ధన్, కే సురేందర్, కే శ్రీనివాస్, స్వరూప ,కవిత, దివ్య రాణి, సుప్రియ, మహేష్, గట్టయ్య మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కమీషనర్ కు వినతి పత్రం, కృతజ్ఞతలు..



**జమ్మికుంట, సెప్టెంబర్ 03( మన వార్త ప్రతినిధి):** మున్సిపాలిటీ లోని 5వ వార్డులో పారిశుధ్యం ఇతర సమస్యలు నెలకొన్నాయని వాటిని పరిష్కారం చేయాలని కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు యాట్ల అశోక్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రాన్ని సేకరించిన కమిషనర్ ఏ ఈ వికాస్ తో కలిసి వార్డును సందర్శించి సిబ్బందితో శానిటేషన్ చేపించి పైపు మరమత్తులు చేయించారు. వార్డు సమస్య పరిషరించినదుకు వార్డు అధ్యక్షుడు తోపాటు కోమాల రాజ్ కుమార్,మహమ్మద్ సజ్జు, రాముళ్ళ సైతేజ,పిట్టల రమేష్ కమిషనర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి..




**-సీఐటీయూ మండల అధ్యక్షుడు వర్కోల్ మల్లయ్య..**

**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 03 (మన వార్త ప్రతినిధి):** తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఇల్లంతకుంట మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమానికి యూనియన్ మండల అధ్యక్షుడు వర్కోల్ మల్లయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులను అప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం,ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదు. కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.. అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతీ సిబ్బందికి వేతనాలు పెంచాలని..జీవో నెం. 51 సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని,బకాయి వేతనాలను గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించాలని,ముఖ్యమంత్రి హామీ ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు,ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని,గణపతి నిమజ్జనం,దేవి నవరాత్రులు వంటి సందర్భాల్లో అదనపు పనికి తగిన వేతనం ఇవ్వాలని,విధుల్లో ప్రమాదాలు జరిగితే 20 లక్షల నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ధర్నా అనంతరం,ఎంపీడీవో శశికళకు,మండల పరిషత్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు సావణపెల్లి రాములు,ఉపాధ్యక్షుడు బిగుళ్ల అశోక్,ప్రధాన కార్యదర్శి కాసర్ల బాబు,కోశాధికారి బత్తుల ఎల్లయ్య,సలహాదారులు జుట్టు గీత,మచ్చ బాలయ్య,రథం నాగయ్య,పండుగ రమేష్,మచ్చ జ్యోతి,దుబ్బ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ గణనాథుడి విగ్రహాలకు విరాళం....



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 03 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలం పెద్దలింగపూర్ గ్రామ మాజీ సర్పంచ్ గోడిసెల జితేందర్ గౌడ్ గణనాథుడి విగ్రహాల ఏర్పాటుకు విశేష సహకారం అందించారు. గ్రామంలోని అన్ని కుల సంఘాలు,యువజన సభ్యులు నెలకొల్పిన గణపతి మండపాలకు ఆయన చందా రూపంలో మొత్తం 50,000 వేల రూపాయలు విరాళంగా ఇచ్చి తన భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని కుల సంఘాల ప్రతినిధులు,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## టెలికాం కాలనీలో గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం



**మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 3 మన వార్త :** అల్వాల్ డివిజన్ పరిధిలోని టెలికాం కాలనీ లోని గణేష్ మండపం వద్ద వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వినాయకుని ఆశీర్వాదాలతో ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని కోరుతూ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ మాట్లాడుతూ. సాంప్రదాయాలు, ఆచారాలు ప్రజలను ఒక్కటిగా చేర్చి సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయి. గణేష్ ఉత్సవాలు సమాజానికి స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నివాసులు,గణేష్ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గణేష్ మండపాలను సందర్శించారు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 3 మన వార్త :**మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అల్వాల్,మచ్చ బొల్లారం డివిజన్లలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండపాలలో ప్రత్యేక పూజల్లో పాల్గొని, తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొని గణనాథుని ఆశీస్సులు పొందారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నాను అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో అల్వాల్, మచ్చ బొల్లారం డివిజన్ల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అలాగే మండపాలు ఏర్పాటు చేసిన యువత సంఘాల సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి యువత ఉత్సాహాన్ని అభినందిస్తూ సమాజ అభివృద్ధి అందరి సమష్టి సహకారంతోనే సాధ్యమవుతుంది. ప్రజల శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు.

## డిజిటల్ యాప్ ద్వారా పంటకోత ప్రయోగాలు...



**-జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి** బుధవారం రోజు కలెక్టరేట్ సమావేశం మందిరంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి పంటకోత ప్రయోగాల డిజిటల్ ఆప్ పైన శిక్షణ తరగతులను ఎంపీఎస్ఓ , ఏఈఓ లకు అవగాహనలో పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ మాట్లడుతూ ఎంపీఎస్ఓ , ఏఈఓ లు వారికి కేటాయించిన గ్రామాలలో ఎటువంటి పొరపాటు లేకుండా పంటకోత ప్రయోగాలు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. సేకరించిన వివరాలను సమయానికి డిజిసిఈఎస్ , యాప్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు పంటకోత ప్రయోగములు నిర్వహిస్తున్నప్పుడు ప్రాథమిక కార్యకర్తలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు , సూచనలు తెలియచేశారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రమణ మాట్లడుతూ సేకరించిన వివరాలను సమయానికి డిజిసిఈఎస్ యాప్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పంటకోత ప్రయోగాల ప్రాముఖ్యత..పంట కోత ప్రయోగాలు కేవలం ఒక సర్వే కాకుండా , రైతులకు , ప్రభుత్వానికి ఉ పయోగకరమైన అంచనాలు వేయడానికి ఉపయోగ పడతాయని , పంటల దిగుబడి అంచనా వేయడానికి , ప్రభుత్వం వ్యవసాయం , పంటలపై తగు విధానపరమైన నిర్ణయాలు తీసుకొడానికి దోహదపడుతుంది. ఈ కార్యక్రమంలో సి పి ఓ రమణ , జిల్లా వ్యవసాయ అధికారి వెంకట రమణ , నీలిమ , యం పి ఓ లు , ఏ ఈ లు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గణపతి నిమజ్జనం ప్రశాంతంగా జరగాలని విజ్ఞప్తి..



**-ఘనంగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరిన వికేర్...**

**ఇల్లంతకుంట సెప్టెంబర్ 03 (మన వార్త ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక నిమజ్జనం ను ఘనంగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేయాలని బుధవారం మండలంలోని అధికారులను,కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులను,మానకొండూర్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ భక్తులందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో నవరాత్రులు వినాయకుని పూజించి గంగమ్మ ఒడిలో వేసేందుకు చెరువులలో,కుంటలలో,వాగులో,నిమజ్జనం చేసేందుకు వస్తారు కావున చెరువుల వద్ద లైటింగ్ గాని ఇతరత్రా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరారు. భక్తులు కూడా భక్తిశ్రద్ధలతో వెళ్లి వినాయకుని నిమజ్జనం చేయాలని రోడ్లపై వచ్చేటప్పుడు విగ్రహాలను జాగ్రత్తగా కరెంటు తీగలు చూసుకుంటూ పలు జాగ్రత్తలు పాటిస్తూ అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## అక్కన్నపేటలో రికార్డు స్థాయి ధర పలికిన సగర గణేష్ లడ్డు...



**రామాయంపేట సెప్టెంబర్ 3 (మన వార్త ప్రతినిధి)**

రామయంపేట మండలం అక్కన్నపేట గ్రామంలో సగర గణేష్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద వినాయకుడి లడ్డు వేలం వేశారు, వేలంలో ప్రశాంత్ కుమార్ సాగర్, ధ్యాప శిరీష బాబు సాగర్, లు పాల్గొన్నారు ఈ వేలం పాటలో అత్యధికంగా వేలం పాట పాడి ఒక్క లక్ష ఒక్క 100 రూపాయల కు చిన్న శంకరంపేట మండలం అంబాజీపేట గ్రామానికి చెందిన వ్యాపా శిరీష బాబు సాగర్ దక్కించుకున్నారు, ఈ సందర్భంగా సగర గణేష్ యువజన సంఘ సభ్యులు ఆయనకు శాలువాలతో సన్మానం చేసి లడ్డును అప్పగించారు, రికార్డు స్థాయిలో లడ్డు వేలం పాటలో దక్కించుకున్న ధ్యాప శిరీష బాబు కుటుంబాన్ని ఆ భగవంతుడు చల్లగా చూడాలని, వారు కోరిన కోరికలు నెరవేర్చాలని, యువజన సంఘ సభ్యులు కోరుకున్నట్లు తెలిపారు, గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సంవత్సరం రికార్డు స్థాయిలో లడ్డు వేలంపాట లో విక్రయించడంతో సంతోషం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో సగర గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీకాంత్ సాగర్, కృష్ణా సాగర్, కుమార్ సాగర్, చింటూ సాగర్, శ్రీను సాగర్, వంశీ సాగర్, అజయ్ సాగర్, పవన్ సాగర్, స్వామి సాగర్, రమేష్ సాగర్, సాయి సాగర్, తో పాటు గ్రామస్తులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సురేష్ కుటుంబానికి ఎమ్మెల్యే నాయిని భరోసా



**-డబల్ బెడ్ రూమ్ ఇళ్ళు అందిస్తానని బాధిత కుటుంబానికి చేయూత...**

**హనుమకొండ సెప్టెంబర్ 03(మనవార్త ప్రతినిధి):**వరంగల్ పశ్చిమ నియోజకవర్గం రామన్నపేట్ పరిధిలోని 29వ డివిజన్ రఘునాథ్ కాలనీకి చెందిన తెలుకల పెల్లి సురేష్ ఇల్లు ఇటీవల విద్యుత్ ఘాతంతో పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటన గురించి సమాచారం అందుకున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్పందించారు. ఈరోజు స్థానిక నాయకులతో కలిసి సురేష్ నివాసానికి చేరుకుని పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ,ప్రమాదానికి దారితీసిన కారణాలను సమగ్రంగా తెలుసుకున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సురేష్ కుటుంబానికి తక్షణ సహాయం అందజేశారు. కేవలం ఆర్థిక సహాయంతోనే ఆగిపోకుండా, భవిష్యత్తులో ఈ కుటుంబానికి స్థిరమైన ఆధారం కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ డబుల్ బెడ్రూమ్ ఇల్లు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హామీ ఇస్తూ,సురేష్ కుటుంబాన్ని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ బుద్ధ జగన్ డివిజన్ అధ్యక్షులు పూర్ణ నాయకులు చెన్నమల్లు,బొమ్మ సురేష్,పద్మ,రఫీ,బాల కృష్ణ,గొర్రె మహేష్,పృద్వి,కొట్టె ఆశ శ్రీనివాస్, సతీష్,సుకుమార్,నటేష్,దినేష్, శ్రీకాంత్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ధరణి ఎంక్లేవ్ భారత్నగర్లో కొత్త కెవిఆర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు



**-కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్....**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 3 మన వార్త :** మల్కాజ్గిరి నియోజకవర్గం, మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని ధరణి ఎంక్లేవ్ మరియు భారత్నగర్, కౌకూర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా సమస్యలను తగ్గించి, స్థానికులకు మెరుగైన విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు కొత్త 100 కెవిఆర్ ట్రాన్స్ఫార్మర్ (డీటీర్) ను విజయవంతంగా ఏర్పాటు చేశారు. 4.5 లక్షల విలువైన ఈ ట్రాన్స్ఫార్మర్తో పాటు విద్యుత్ స్తంభాలు మరియు ఇతర అవసరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేశారు. త్వరలోనే భారత్నగర్లో మరో ట్రాన్స్ఫార్మర్ను కూడా ఏర్పాటు చేసి, ఈ ప్రాంతంలో విద్యుత్ వసతులను మరింత బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక నివాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తరువాత, కార్పొరేటర్ రాజ్ జేతేందర్ నాథ్ భారత్నగర్లోని గణేశ్ మండపాన్ని సందర్శించి, వినాయకుడి ఆశీస్సులు తీసుకున్నారు.

## అగ్రవర్ణ రాజకీయ పార్టీల నాయకులు బీసీలు సర్పంచులు కావోద్దని అడ్డుకుంటున్నారు




**-బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్..**

హనుమకొండ సెప్టెంబర్ 03(మనవార్త ప్రతినిధి):పార్లమెంట్లో ప్రవేశపెడుతున్న బీసీ రిజర్వేషన్ బిల్లును అన్ని ప్రతిపక్షాలు మద్దతు తెలపాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం హనుమకొండ హరిత కాకతీయ హొటల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వందల కోట్లు దోచుకుని పదేళ్లు బీసీలను గత పాలకులు మోసం చేశారని అన్నారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ లు పెంచకుండా రాజకీయ పార్టీలు,అగ్రకుల పెద్దలు కుట్రలు చేస్తున్నారని,బీసీలు సర్పంచ్ లు,ఎంపీటీసీలు, జడ్పిటిసిలు కాకూడదా అని అగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సి,ఎస్టీ లకు అగ్రకూలాలకు వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ తో న్యాయం జరుగుతోంది, కానీ 60 శాతం జనాభా కలిగి ఉన్న బీసీలకు 42 శాతం ఇవ్వడానికి రాజకీయ పార్టీలకు సమస్య ఏంటని ప్రశ్నించారు. బీజేపీ ఎంపీలు,ఎమ్మెల్యే లు గల్లీలో మద్దతు ఇస్తూ,ఢిల్లీలో అడ్డుకుంటున్నారని,బీసీల పట్ల అన్ని రాజకీయ పార్టీలు సిండికెట్ గా మారాయన్నారు. నిజంగా మోడీ బీసీ అయితే,పార్లమెంట్ లో బీసీ బిల్లు ఎందుకు పెట్టట్లేదు అని ప్రశ్నించారు. బీసీలకు,బీసీ మహిళలకు మోడీ చేసింది ఏమిటో చెప్పాలన్నారు. మాజీ సీఎం చేసిన రిజర్వేషన్ల గుది బండను ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సవరించింది. కానీ బీసీ రిజర్వేషన్ అంశం తెరపైకి రాగానే డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. 42 శాతం ఆమోదం తెలపని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం బీసీలకు రాజకీయ పార్టీ వస్తుందినీ, మా ఓట్లు మేము వేసుకొని ఇతర పార్టీలను బొంద పెడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్,రాష్ట్ర కార్యదర్శి భీమగాని యాదగిరి గౌడ్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. సంఘాని మల్లేశ్వర్,బీసీ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వరంగల్ శ్రీనివాస్,బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పాండవుల సురేష్,బీసీ మహిళా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం పద్మజ దేవి,బీసీ మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మేలా శోభరాణి,బీసీ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు మడిశెట్టి అరుంధతి,జిల్లా నాయకులు తెల్ల సుగుణ,కిషోర్,డా.రాము,అరుణ బూర్గుల ప్రమోద,మానస తదితరులు పాల్గొన్నారు

## రైతుల రుణమాఫీ కోసం వినతిపత్రం రైతుల రుణమాఫీ సాధన సమితి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 3 మన వార్త :** రైతుల రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో ఉమ్మడి ఘట్కేసర్ మండల పరిధిలోని రైతులు తెలంగాణ ప్రభుత్వం అమలు చేయాల్సిన రైతు రుణమాఫీ అందక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో,అఖిలపక్ష నాయకులు, రైతులతో కలిసి స్థానిక ప్రజాప్రతినిధులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ. ప్రభుత్వం హామీ ఇచ్చిన రైతు రుణమాఫీ ఇంకా అందలేదు. రుణభారం కారణంగా రైతులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలి అని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు అఖిలపక్ష నాయకులు, రైతులు కలిసి మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ని మరియు స్థానిక ఎమ్మెల్యే చామకురా మల్లారెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. రైతుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తక్షణ చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి అఖిలపక్ష నాయకులు,రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## శ్రీ చైతన్య యూత్ కి సౌండ్ బాక్స్ వితరణ



**చందుర్తి, సెప్టెంబర్ 03, మన వార్త.**
చందుర్తి మండలం కిష్టంపేట గ్రామ శ్రీ చైతన్య యూత్ అసోసియేషన్ టీం కు సౌండ్ బాక్స్ ను కీర్తి శేషులు జంగిటి మల్లయ్య జ్ఞాపకర్థం వారి కుమారులు జంగిటి బాబు, మహేష్, సురేష్, నవీన్ అందజేసారు. ఈ సందర్బంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ, యూత్ అభివృద్ధి కొరకు సహాయం చేసిన జంగిటి మల్లయ్య కుమారులకు వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కరించండి

**-కొత్తగూడెం ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ లో ఎఐటియసీ కాంట్రాక్ట్ కార్మికుల ఇంచార్జ్ జీ వీరాస్వామి సమావేశం....**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 3 (మన వార్తా ప్రతినిధి )** మంగళవారం ఉదయం కొత్తగూడెం ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ లో కాంట్రాక్ట్ కార్మికుల ఇంచార్జ్ జీ.వీరాస్వామి సమావేశం నిర్వహించారు, అనంతరం వారు



మాట్లాడుతూ కోల్ ఇండియా లో ఏ విధంగా హై పవర్ కమిటీ వేతనాలు చెలిస్తున్నారో అదేవింగ కాంట్రాక్ట్ కార్మికులు కూడా హై పవర్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు,అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సింగరేణి యాజమాన్యం ఈఎస్ఐ హాస్పిటల్ ను నిర్మించి కాంట్రాక్ట్ కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలి అని కోరారు,మరియు ప్రతి నెల కాంట్రాక్ట్ కార్మికుడికి 26 వేల రూపాయల తగ్గకుండా వేతనం చెల్లించాలి అని కోరారు,మరియు కొత్తగూడెం ఏరియా లో ఉన్న పలు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల మీద చర్చించించడం జరిగింది,త్వరలోనే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల మీద జిఎం గారికి కలిసి వారికి వినతిపత్రం ఇచ్చి సమస్యలు పరిష్కరించే దిశగా లిఎఐటియుసి ముందుకు వెళ్తుంది అని వివరించారు , ఈ సమావేశం లో ఎఐటియుసి ఏరియా సహాయ బ్రాంచ్ కార్యదర్శి జె.గట్టయ్య,సివిల్ పిట్ కార్యదర్శి సందబోయిన శ్రీనివాస్,డిపార్ట్మెంట్ సలహాదారుడు కొవ్వురీ రాజేశ్వరరావు, మరియు, పిట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి తాళ్లూరి నాగేశ్వరరావు మరియు కాంట్రాక్ట్ కార్మికులు తాతిదారులు పాల్గొన్నారు.

## మూడవసారి అన్న ప్రసాద వితరణ చేసిన బీతోజు భాస్కర్ చారి



**-ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త రవిగౌడ్...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, సెప్టెంబర్ 3, మనవార్త** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల కాకతీయ కాలనీ ఫేజ్ 2 కమిటీ ఆధ్వర్యంలో ఎనిదవ రోజు ఘనంగా పూజలు నిర్వహించారు. కాకతీయ కాలనీ ఫేజ్ 2 లో మూడవసారి విగ్రహాన్ని ఇప్పించి, విజయవంతంగా మూడవసారి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన బీతోజు భాస్కర్ చారి అనురాధ దంపతులు. ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త రవిగౌడ్ హాజరై భక్తులకు అన్న ప్రసాద%శీ% వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న ప్రసాద వితరణ కార్యక్రమ%శీ% చాలా మంచిదని, అన్న ప్రసాద వితరణ చేసిన వారికి చాలా పుణ్యం వస్తుందని, ఆ గణపయ్య ఆశీస్సులతో ఇంకా మంచి మంచి కార్యక్రమాలు చేయాలని, అలాగే అందరి విఘ్నాలను తొలగిస్తూ అందరినీ చల్లగా చూడాలని ఆ గణపయ్యను వేడుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ కాలనీ ఫేజ్ 2 కమిటీ గౌరవ అధ్యక్షుడు భాస్కర్ చారి, ప్రధాన కార్యదర్శి, రామ్ చరణ్, కోశాధికారి సత్యనారాయణ, ముఖ్య సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, సిద్ధిరాజు, మహేందర్, అజయ్, విక్రమ్, రాజేశ్వర్ రెడ్డి, ఉపేందర్, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్...



**-మహిళా సంఘాలలో లక్ష రూపాయల వరకు సహాయం...**
**-వికలాంగులకు బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో 50 బస్తాల సిమెంట్ అందజేత...**
**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య బుధవారం రోజు భూమి పూజ చేసిన తర్వాత నిర్మాణ పనులను ప్రారంభం చేశారు. అనంతరం వీరారెడ్డిపల్లి గ్రామంలో 25 ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వగా 15 మంది లబ్ధిదారుల ఇళ్లకు ప్రభుత్వ విప్ శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య స్వయంగా ముగ్గు పోసి కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించడం జరిగింది. ఇచ్చిన ఇళ్లను త్వరితగతిన నిర్మాణం చేసుకోవాలని , మిగత అర్హులైన వారికి రెండవ విడతలో ఇల్లు ఇవ్వడం జరుగుతుందని , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య తెలిపారు. ఆర్థిక సమస్య ఉంటే మహిళా సంఘాలలో లక్ష రూపాయల వరకు సహాయం అందిస్తారని దానితో పాటు వికలాంగులకు , బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో 50 బస్తాల సిమెంట్ కూడా సహాయం చేస్తామని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో ఎవరు మొదటగా ఇల్లు నిర్మాణం చేస్తారో వారి గృహప్రవేశానికి వచ్చి పట్టుబట్టలతో పాటు యాట పొట్టేలును అందజేస్తానని బీర్ల ఆయిలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతినిధులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 5 వ తేదీన జీపీఓలకు నియామకపత్రాలు జారీ సీసీఎల్ఏ లోకేష్ కుమార్



**-అభ్యర్థుల తరలింపునకు తగిన ఏర్పాట్లు చేయాలి...**
**-హాజరైన కలెక్టర్ స్నేహ శబరీష్...**

**హనుమకొండ సెప్టెంబర్03(మనవార్త ప్రతినిధి):**జీపీఓ పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి,ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నట్లు సీసీఎల్ఏ లోకేష్ కుమార్ వెల్లడించారు. జీపీఓ అభ్యర్థులకు నియామక పత్రాలు హైదరాబాద్ లో అందజేయనున్న సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా,కలెక్టర్ స్నేహ శబరిష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ లోకేష్ కుమార్ మాట్లాడారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సమాచారం అందించాలని సూచించారు. వారిని హైదరాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని సూచించారు. వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నియామకాలకు సంబంధించిన సమాచారాన్ని ఆయా జిల్లాల్లోని మంత్రులు,ప్రభుత్వ సలహాదారులు,ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వాలని సూచించారు. తగిన అన్ని ఏర్పాట్లు చేయాలి జిల్లా నుంచి జీపీఓ పరీక్ష రాసి 107 మంది ఉత్తీర్ణత సాధించారని కలెక్టర్ స్నేహ శబరీష్ వెల్లడించారు. అభ్యర్థులను ఈ నెల 5 వ తేదీన జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ను నోడల్ ఆఫీసర్ గా నియమించామని తెలిపారు. హైదరాబాద్ తరలివెళ్లే అభ్యర్థులకు కావల్సిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ ఏ.ఓ. గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే డబ్లింగ్ కోసం భూసేకరణ పరిశీలించిన ఆర్డీవో రమాదేవి



**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 3 (మన వార్తా ప్రతినిధి)**
చిన్న శంకరంపేట మండలం మీర్జాపల్లి గ్రామంలో బ్రాడ్ గేజ్ నిర్మాణం కోసం చేపట్టిన భూ సేకరణను మెదక్ ఆర్ డి ఓ రమాదేవి రైల్వే ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు, మండలంలోని మిర్జాపల్లి కామారం గ్రామ శివారులలో రైల్వే బ్రాడ్ గేజ్ నిర్మాణానికి భూ సేకరణ చేయడం జరుగుతుందని, రైల్వే ఇంజనీరింగ్ అధికారులతో భూములను పరిశీలించినట్లు ఆర్డీవో రమాదేవి తెలిపారు. మిర్జాపల్లి గ్రామంలో ఒక్క ఎకరా 20 గుంటల భూమితో పాటు కామారం గ్రామ శివారులో 11/4 గుంటల భూమి సేకరించడం జరుగుతుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, మండల సర్వేయర్ దుర్గాభవాని, ఆర్డీవో కార్యాలయ అధికారి చంద్రశేఖర్, రైల్వే ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## సానుకూల ఆలోచన మరియు ఒత్తిడి నిర్వహణ పై ఆన్లైన్లో ఉచిత అవగాహన సదస్సు



**గంభీరావుపేట సెప్టెంబర్ 3 మన వార్త ప్రతినిధి..**
గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ఈరోజు ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ వి..వాణి మేడం ఆధ్వర్యంలో, ఇన్ యు సెల్ఫ్ సొల్యూషన్ వారి సహకారంతో , కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి. విజయలక్ష్మి అధ్యక్షతన, సానుకూల ఆలోచన మరియు ఒత్తిడి నిర్వహణపై ఉచిత ఆన్లైన్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇందు సెల్ఫ్ సొల్యూషన్స్ ఇంటేటివ్ కార్డినేటర్. వైదా అబ్దుల్లామాట్లాడుతూ ఈ అవగాహన సదస్సు యొక్క లక్ష్యాలు మరియు ఉద్దేశాల గురించి వివరించడం జరిగింది . లక్ష్యం: ప్రేరణ మరియు సామర్థ్యాన్ని ప్రభావితం చేసే సానుకూల ధోరణి మరియు ఆలోచనను కొనసాగించడం. ఉద్దేశ్యం: ఒత్తిడి స్థాయిని నిర్వహించడానికి మరియు తగ్గించడానికి ఆరోగ్యకరమైన పరిష్కార విధానాలను అభివృద్ధి చేయడం. ఈ సెషన్ 'థ్రైవ్ ట్రాక్' ప్రోగ్రామ్ ద్వారా నిర్వహించబడుతుందని తెలియజేశారు. అదేవిధంగా ఈ ప్రోగ్రాం ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ ఇలాంటి ప్రోగ్రామ్ల వల్ల విద్యార్థిని విద్యార్థులకు సానుకూల ఆలోచనలు మరియు ఒత్తిడి ఒత్తిడి నిర్వహణ విధానాలు అలవర్చుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలుపుతూ ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు మరియు అధ్యాపకులు చాలా ఉత్సాహంగా అధిక సంఖ్యలో పాల్గొని ఆన్లైన్ ద్వారా సర్టిఫికెట్లను పొందారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు



**గంభీరావుపేట సెప్టెంబర్ 3 మన వార్త ప్రతినిధి..**
కుంకుమార్చనలు ..అన్నదాన కార్యక్రమాలు. గంభీరావుపేట కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ,అత్యంత ఆధ్యాత్మిక, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ప్రతీ ఏడాదిలాగే ఈసారి కూడా సంఘ సభ్యులు ప్రత్యేక శ్రద్ధతో మండపాన్ని అలంకరించారు. మామిడి తోరణాలు, అరటి ఆకులు, బంగారు రంగు డెకరేషన్ క్లాత్‌లతో దేవాలయ వాతావరణాన్ని తలపించేలా అందంగా తీర్చిదిద్దారు. మధ్యలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు, కుంకుమ అర్చనలు నిర్వహించారు. తర్వాత అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకొని, క్షేమసమృద్ధులు కలుగాలని కోరుకున్నారు. ఉత్సవ వేదికపై భక్తుల హర్షోల్లాసాలతో మంత్రోచ్చారణలు, మంగళహారతులు గంభీరంగా ప్రతిధ్వనించాయి. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు , అన్నదాన కార్యక్రమాలు , చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు,,భక్తులు ప్రజలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ,కల్యాణ లక్ష్మి,చెక్కుల పంపిణీ



**గంభీరావుపేట సెప్టెంబర్ 3 మనవార్త ప్రతినిధి..**
గంభీరావుపేట మండల కేంద్రంలోని బుధవారం రోజు గాయత్రి ఫంక్షన్ హాల్ లో,ఎమ్మార్వో మారుతి రెడ్డి ఆధ్వర్యంలో కల్యాణ లక్ష్మి 94 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ 56 మందికి మొత్తం ఒక కోటి 96 లక్షల రూపాయలను లబ్ధిదారులకు అందజేశారుఏఎంసి చైర్మన్ కొమ్మిరి శెట్టి విజయ, మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం, రేషన్ కార్డుల, సన్నబియ్యం పథకాలు విజయవంతం అయ్యాయని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుంద న్నారు, చెక్కులు మంజూరుకి కృషిచేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డిలకు ప్రత్యేకత ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు హమీద్,, జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ ప్రతినిధి హర్ష హనుమాన్లు, ఏం సి డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, పాల్గొన్నారు,

## పత్తిపై దిగుమతి సుఖం తగ్గింపు నోటిఫికేషన్ రద్దు చేయాలి



**-రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సరిపడా యూరియాను సరఫరా చేయాలి...**

**-సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ జక్కుల వెంకటయ్య...**

**పెబ్బేరు. సెప్టెంబర్03(మన వార్త ప్రతినిధి)** పెబ్బేరు మండలంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలో సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ జక్కుల వెంకటయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని 11 శాతానికి తగ్గించడము ఖండిస్తూ ఈరోజు పెబ్బేరు తాసిల్దారుకుదిగుమతి సుంకాన్ని విధించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇతర దేశాలలో పండించిన పత్తిని మన దేశంలో అమ్ముకోవడానికి దిగుమతి సుంకాన్ని తగ్గించడం పట్ల కేంద్ర ప్రభుత్వం మన దేశ రైతులపై కేంద్ర ప్రభుత్వం కక్షగట్టి మన రైతులు నష్టపోయే విధంగా కేంద్ర ప్రభుత్వము అమలు చేస్తున్నది. మన దేశ పత్తి రైతులు గిట్టుబాటు ధరలు లేక ఇప్పటికే ఆత్మహత్యలు చేసుకుంటే మన బీజేపీ ప్రభుత్వం మన పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా ఇతర దేశాల్లో పండించే పంటలను మన దేశాల్లో అమ్ముకోవడానికి దిగుమతి సుంకాన్ని తగ్గించడం పట్ల సంయుక్త కిసాన్ మోర్చా తీవ్రంగా ఖండిస్తున్నది వెంటనే దిగుమతి సుఖాన్ని యధావిధిగా చేయాలని డిమాండ్ చేస్తున్నాం. 19 ఆగస్టు 2025న కేంద్ర ప్రభుత్వం పత్తిపై 11శాతం దిగుమతి సుంకాన్ని తొలగిస్తూ నోటిఫికేషన్ జారీ చేసింది. అమెరికా సామ్రాజ్యవాదుల ఒత్తిళ్లకు లొంగి ఈ నిర్ణయం చేయడం వలన రైతాంగం తీవ్రమైన ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుంది. దీనిని వ్యతిరేకించవలసిన అవసరం ఉన్నది. దీనితోపాటు పత్తి పంటకు కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ . 10,075/- లు నిర్ణయించాలి. సంపూర్ణ రుణమాఫీ చేయాలి. రైతు ఆత్మహత్య బాధిత కుటుంబాలకు 25 లక్షల పరిహారం ఇవ్వాలి.రైతు సభల్లో చేసిన తీర్మానాల మీద సంతకాలను చేయించి వాటిని స్థానిక గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్/గ్రామ పంచాయతీ కార్యదర్శి గార్లకు అందజేసాము. ఆ ప్రతులను రాష్ట్ర ముఖ్యమంత్రి, దేశ ప్రధానమంత్రికి పంపించాలి.తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తగినంత యూరియాను పంపకుండా సగం, సగం పంపించడం వల్ల రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడింది కనుక వెంటనే సరిపడా యూరియాను కేంద్ర ప్రభుత్వం పంపించాలని సంయుక్త కిసాన్ మోర్చా డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలోసిపిఐ పెబ్బేరు మండల కార్యదర్శి సహదేవు, మండల సిపిఐ నాయకులు శాంతమూర్తి, పెద్ద మౌలాలి, నరసింహ,ఎరుకల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వలుగు మాను బలరాం, కేశవర్ధన్ నాయుడు, మైనద్దీన్, వెంకటయ్య, తదితర రైతులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి...



**-ఎంపీడీవో దామోదర్...**

**చిన్న శంకరం పేట సెప్టెంబర్ 3 (మన వార్త ప్రతినిధి)** చిన్న శంకర్పేట మండలం ఖాజాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న శానిటేషన్ పనులను ఎంపీడీవో దావెూదర్ పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజన్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ఖాజాపూర్ గ్రామస్తులకు సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురికి నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని దోమలు పెరగకుండా జాగ్రత్తగా పడాలని ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దామోదర్ తో పాటు పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, ఏఎన్ఎం స్వప్న, ఆశా వర్కర్ మీనా, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెక్కుల పంపిని చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**హనుమకొండ సెప్టెంబర్ 03(మనవార్త ప్రతినిధి ):**హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మొత్తం 6 మంది లబ్ధిదారులకు 3 లక్షల 40 వేల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయ నిధి వరం లాంటిదని తెలిపారు. వేలాదిమంది పేద మధ్యతరగతి ప్రజలకు సీఎం సహాయనిధి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు అండగా నిలుస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ సీఎం ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సహాయం చేరేలా నేను కృషి చేస్తాని ఎంపీ స్పష్టం చేశారు. సీఎం సహాయనిధి అందేలా కృషి చేసిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య కి లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే కేపిఆర్



**చేగుంట సెప్టెంబర్ 3 (మన వార్త ప్రతినిధి)** చేగుంట మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కర్రె ప్రకాష్ ఇటీవల అస్వస్థకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు,మృతి చెందిన విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు, ప్రకాష్ మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రకాష్ చురుకుగా పాల్గొన్నారనీ ఆయనతో గత 15 సంవత్సరాల నుండి ఉన్న అనుబంధం మరిచిపోలేనీదని, ప్రకాష్ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ తరఫున అన్ని విధాలుగా అండదండలుగా ఉంటామని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మూదాం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మంచి కట్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నారాయణరెడ్డి జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, డాక్టర్ రమేష్, సోమ సత్యనారాయణ, శ్రీకాంత్ యాదవ్, ఆలీ, ఎర్ర యాదగిరి, మురారి సాయి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాల సలహా మండలి సిఫారసులను తక్షణమే అమలు చేయాలి



**-ఏఐటియుసి ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికుల ఆందోళన...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 3( మన వార్తా ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంసింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు గత నాలుగు నెలల క్రితం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాల సలహా మండలిలో నిర్ణయించి అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వానికి పంపిన సిఫారసులను ఆమోదించి తక్షణమే అమలకు చర్యలు తీసుకోవాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ - ఏఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కృష్ణ పర్ లు డిమాండ్ చేశారు. బుధవారం నాడు కొత్తగూడెం కార్పొరేట్ లోని సివిల్ డిపార్ట్మెంట్,వాటర్ సప్లై,మెయిన్ హాస్పిటల్, బర్మా క్యాంప్ తదితరు పని ప్రదేశాలలో కాంట్రాక్ట్ కార్మికులు తక్షణమే వేతనాలను పెంచాలని, లాభాల వాటా నిర్ణయించాలని తదితర సమస్యలపై నినాదాలు చేసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కనీస వేతనాలను నిర్ణయించిన వాటిని ఆమోదించి అమలు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని, దీని మూలంగా సింగరేణి కాంటాక్ట్ కార్మికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని,దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ ఆర్థిక సంవత్సరం సింగరేణికి వచ్చిన లాభాల నుండి కాంట్రాక్టు కార్మికులకు చెల్లించబోయే వాటాను నిర్ణయించి అమలు చేయాలని కోరారు. ఆగస్టు నెల నుండి డిసెంబర్ లోగా ఈ ఎస్ఐ అమలు చేయుటకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పిన యాజమాన్యం తక్షణమే ఈఎస్ఐ అమలుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులందరికీ తప్పనిసరిగా ఏడవ తేదీలోపు వేతనాలు చెల్లించేందుకు సింగరేణి అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కే నరసింహ, వినోద, అనసూర్య, శాంత, లక్ష్మి, విజయలక్ష్మి,వీరయ్య, రమేష్,సునీల్,విజయ్, వెంకన్న,వినోద్,నాగమణి, వెంకటస్వామి,యేసు తదితరులు పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరానికి స్పందన



**-యాఫి అధ్యక్షుడు కృష్ణ యాదవ్...**

**పెబ్బేరు. సెప్టెంబర్03 (మన వార్త ప్రతినిధి)** వైద్య శిబిరాలను ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని లియాఫి ఆధ్వర్యంలో వనపర్తి ఎల్ఐసి బ్రాంచ్ లో బుదవారం నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించడం సంతోషకరమని లియాఫి అధ్యక్షుడు కృష్ణ యాదవ్,ప్రదాన కార్యదర్శి రాజశేఖర్, అన్నారు. యశోద హాస్పిటల్,శ్రీ నేత్రాలయ ఐ హాస్పిటల్ సంతోష్ నగర్ సంస్థ వారు వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా లియాఫి అధ్యక్షుడు కృష్ణ యాదవ్,ప్రదాన కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ...వైద్య శిబిరం ద్వారా ప్రజల్లో ఆసుపత్రుల పట్ల స్పష్టమైన అవగాహన వస్తుందని చికిత్స పట్ల శ్రద్ధ పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో లియాఫి కోశాధికారి ప్రభాకర్, గౌరవ అధ్యక్షులు ఇందిరా మన్యం,డివిజన్ నాయకులు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి,కృష్ణయ్య, శ్యాం సుందర్ గౌడ్,సత్యనారాయణ గౌడ్,జోనల్ నాయకులు నరేందర్ రెడ్డి,తిరుపతయ్య,ఎల్ఐసి బ్రాంచ్ అధికారులు బద్రి,బీసన్న,రామకృష్ణ, డెవలప్ మెంట్ అఫీసర్లు శ్రీనివాసులు,రాందాసు,శ్యాంబాబు,మధుసూదన్,గోవిందు నాయక్,మరియు లియాఫి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక మరణాల కుటుంబాలను పరామర్శించిన బెంద్రం



**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 03 (మన వార్త ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని సోమారంపేట,వెంకట్రావుపల్లి,బొటిమిదిపల్లి గ్రామాల్లో ఆకస్మికంగా మరణించిన కుటుంబాలను బి.టి.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బెంద్రం తిరుపతి రెడ్డి బుధవారం వారిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే బాధిత కుటుంబాలకు ఆయన బీ.టీ.ఆర్ ఫౌండేషన్ ద్వారా ఒక్కో కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా బెంద్రం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ బి.టి.ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు పేద కుటుంబాలకు,బాధిత కుటుంబాలకు తోడుగా ఉంటామని,ఇలాంటి కష్టకాలంలో ప్రతి పేద కుటుంబాలకు అండగా ఉండటం మా బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా ప్రాతినిధులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగిలో TRTF సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టిన ఉపాధ్యాయులు



**నార్సింగ్ సెప్టెంబర్ 3 (మన వార్త ప్రతినిధి)** ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం **TRTF** సంఘం ముందుండి పోరాడుతుందని మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బైతి ఐలయ్య స్పష్టం చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా నార్సింగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నవెూదు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న బిల్లులన్నీ వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. 317 జీవో బాధితులకు సత్వరమే న్యాయం చేసి, ప్రభుత్వం ఎన్నికల హామీని అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయ డిమాండ్ల పరిష్కారానికి ఉద్యమ బాట కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నార్సింగి మండల టిఆర్టిఎఫ్ అధ్యక్షులు వెంకటస్వామి మండల ప్రధాన కార్యదర్శి స్వామి పలువురు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు




**-హాజరైన జిల్లా న్యాయస్థాన సంస్థ కార్యదర్శి వి.మాధవిలత..**

**-బాలల అక్రమ రవాణ అంశాలపై లఘు చిత్రం ప్రదర్శన..**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు , జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు , సంస్థ కార్యదర్శి వి.మాధవిలత మాదాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును విద్యార్థులకు బాల్య వివాహాల నిర్మూలన , బాల కార్మిక నిషేదము , వికలాంగుల హక్కులు దానికి సంబంధించి ధృవీకరణ పత్రాలు , బాలల ఆధార్ ఎన్రోల్మెంట్ ప్రక్రియ , మానవ అక్రమ రవాణ , పనిచేసేచోట మహిళలపై లైంగిక వేధింపులు మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే పోక్సో , బాలల అక్రమ రవాణ మొదలగు అంశాలపై లఘు చిత్రాలను విద్యార్థిని , విద్యార్థులకు చూపించారు. వసతుల లేమిపై తగిన సూచనలు చేసి మెరుగుపరిచేలా తక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆ తదుపరి బొమ్మలరామారం , తుర్కపల్లి లోని బాలల సంరక్షణ కేంద్రాలను సందర్శించి , నిర్వహణకై తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ న్యాయ సహాయ న్యాయవాది నాగరాజు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు , విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉప్పల వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎల్లికట్ట గ్రామస్తులు



**కల్వకుర్తి. సెప్టెంబర్ 3 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ – ఉప్పల వెంకటేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎల్లికట్ట గ్రామస్తులుఎల్లికట్ట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈరోజు హైదరాబాదులోని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ ని వారి కార్యాలయంలోమర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ ఎల్లికట్ట గ్రామానికి ఎలాంటి అవసరం ఉన్న తమ వంతు సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ ,గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భీమయ్య గౌడ్, బలగం కేశవులు,కంఠం రవి, మట్ట స్వామి గౌడ్, తిరుపతయ్య, యాదయ్య, చంద్రయ్య,బాల్ చెన్నయ్య,తిరుపతి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బోరు మోటర్లు మంజూరు...



**–కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు...**

**గంభీరావుపేట సెప్టెంబర్ 3 మన వార్త ప్రతినిధి.** మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హామీద్ గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం రోజున మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హామీద్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రెండవవార్డు , సీతారాం బజార్ బ్రాహ్మణ వీధిలో జెడ్పినిధులతో నాలుగు లక్షల 50 వేల రూపాయలతో మూడు బోర్లు ను కొబ్బరికాయ కొట్టి దగ్గరుండి వేయించారు. వార్డు ప్రజలు మంచినీళ్లతో చాలా ఇబ్బందులు పడుతున్నామని, మండల కాంగ్రెస్ అధ్యక్షుని దృష్టికి తీసుకెళ్లాగా హామీద్, వెంటనే స్పందించి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిగా వెంటనే స్పందించిన కలెక్టర్ జెడ్పి నిధులతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు బోర్లు మోటర్లు వేయించారు. అడిగిన వెంటనే బోర్లు వేయించినందుకాను,కాలనీవాసులు హామీద్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అక్క పల్లి బాలయ్య, లింగంపల్లి పరశు రాములు గౌడ్, మాడుగుల మల్లయ్య, నాగరాజ్ గౌడ్, దేశెట్టి రాజశేఖర్, తో పాటు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

## రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి నేడు భూమి పూజ...




**చేగుంట సెప్టెంబర్ 3 (మన వార్తా ప్రతినిధి)** మెదక్ నుండి హైదరాబాద్ వెళ్లే రహదారిలో నిత్యం వందలాది వాహనాలు నడుస్తుంటాయి చేగుంట మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో గేటు పడడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రత్యేక దృష్టి సారించి నిర్మాణం కోసం నిధులు కేటాయించేందుకు కృషి చేశారు ఈ సందర్భంగా నిర్మాణం కోసం నేడు భూమి పూజ నిర్వహిస్తున్నట్లు బుధవారం చేగుంట మండల బిజెపి అధ్యక్షుడు ఎల్లారెడ్డి తెలిపారు, భూమి పూజ కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు తో పాటు ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, కొమురయ్య, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు.

## మండల బీజేపీ నాయకులు సమ్మేళనానికి భారీగా తరలి..




**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 03 (మన వార్తా ప్రతినిధి):** కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలో పోలింగ్ బూత్ కమిటీ సమ్మేళనానికి ఇల్లంతకుంట మండల బీజేపీ అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ నేతృత్వంలో మండల బీజేపీ నాయకులు,బూత్ అధ్యక్షులు బుధవారం కరీంనగర్‌కు భారీగా బయలుదేరారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గ బూత్ అధ్యక్షులు,పోలింగ్ బూత్ కార్యదర్శులు,మరియు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్,శ్రీ నరపరాజు రామచంద్ర రావు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి – పనులను పరిశీలించిన తహశీల్దార్



**నార్సింగ్ సెప్టెంబర్ 3 (మన వార్త ప్రతినిధి)** నార్సింగి మండల కేంద్రం లోనీ క్యాసంపల్లి చెరువు వద్ద నార్సింగి ఈఓ నాగభూషణం ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి చేసారు. నిమజ్జన ఏర్పాట్లను తహశీల్దార్ గ్రేస్ బాయి, ఎంపీడీఓ ఆనంద్, ఎస్ఐ బీమరి సృజన, విద్యుత్ శాఖ ఏఈ సీ.హెచ్ స్వామి, ఇరిగేషన్ ఏఈ సాయి కిరణ్ లు. పరిశీలించారు ఈ సందర్భంగా తహసీల్దార్ గ్రేస్ బాయి మాట్లాడుతూ గురువారం నుంచి వినాయక నిమజ్జనాలు మొదలు కానుండడం తో నిమజ్జనాలు ప్రశాంతమైన శాంతియుత వాతావరణలో జరిగేందుకు అన్ని శాఖల అధికారుల తో కలిసి తగిన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. వాహనాలు వెళ్లడానికి రోడ్డు ను చదును చేయడం తో పాటు విద్యుత్ దీపాలతో పాటు అవసరమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. నిమజ్జనానికి వస్తున్న వారు సమ్యవనం పాటించాలని, ఉత్సవాలను ఆహ్లాదకరమైన వాతావరణం లో జరగడానికి తోడ్పాటు అందించాలని కోరారు. చెరువులు కుంటలు నిండుగా ఉన్నాయని పిల్లలు పెద్దలు తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఎస్ఐ బీమరి సృజన మాట్లాడుతూ ధ్వని కాలుష్యం కాకుండా నిర్దేశించిన స్థాయిలోనే సౌండ్ బాక్సులు వంటివి పెట్టుకోవాలని, మద్యం మత్తులో ఇతరులకు ఇబ్బందులు కలిగేలా ప్రవర్తించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం చేయకూడదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉత్సవాలను ఆహ్లాదకరమైన వాతావరణంలో సామరస్యంగా నిర్వహించాలని కోరారు. మండలంలో ఎక్కువ శాతం వినాయకుల శోభాయాత్ర ను రాత్రి ప్రారంభించి, విరామం ఇచ్చి మరుసటి రోజు సాయంత్రం నిమజ్జనం చేస్తున్నారని, అలా కాకుండా నిమజ్జనాన్ని ఆలస్యం కాకుండా వీలైనంత తొందరగా పూర్తి చేయాలని అన్నారు. నిర్వాహకులు నిమజ్జనం చేసే సమయాన్ని, శోభాయాత్ర మార్గాన్ని ముందుగానే తమకు సమాచారం అందించాలని, విద్యుత్ ప్రమాదాలు సంభవించ కుండా చర్యలు తీసుకుంటామని విద్యుత్ ఏఈ స్వామి అన్నారు. యాత్ర సమయంలో అవసరం ఉన్న చోట్ల లైన్ క్లియరెన్స్ ఇవ్వడం, లేదా ఇతర ఏర్పాట్లను చేయడానికి వీలు ఉంటుందని, స్వంత ప్రయోగాలకు ఎట్టి పరిస్థితుల్లో పూనుకోవద్దని, తద్వారా ప్రాణ ఆస్తి నష్టాలను నివారించవచ్చని అన్నారు.

## డి.సి.సి.,డి.ఎల్.ఆర్.సి జిల్లా స్థాయి కమిటీ సమావేశం...




**–దీర్ఘకాలిక రుణాల కింద 1028.63 కోట్లు పంపిణీ చేయబడ్డాయి...**

**–సమావేశంలో వెల్లడించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి బ్యాంకర్ల సమీక్ష కమిటీ జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డి.ఎల్.ఆర్.సి సమావేశం బుధవారం రోజు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు వ్యవసాయ పంట రుణాలు , దీర్ఘకాలిక రుణాల కింద మొత్తం ?1028.63 కోట్లు పంపిణీ చేయబడ్డాయని , అందులో పంట రుణాలు మాత్రమే ?467.61 కోట్లు ఉండటం విశేషమని తెలిపారు. వ్యవసాయ ఆధారిత రుణాల వార్షిక లక్ష్యం 23.69 శాతం సాధించడం ఒక మంచి ఆరంభమని పేర్కొన్నారు. అలాగే , ఎం ఎస్ ఎం ఈ రంగంలో ?281.78 కోట్లు రుణాలు మంజూరవ్వడం ద్వారా చిన్న , మధ్య తరహా పరిశ్రమలు , వ్యాపారులకు ఊత మిచ్చినట్లు వివరించారు. మొత్తం ప్రాధాన్య రంగాల రుణాల కింద ఇప్పటివరకు ?1323.92 కోట్లు పంపిణీ కావడం , వార్షిక లక్ష్యం 24.55 శాతం చేరుకోవడం హర్షణీయమని అన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలులో కూడా జిల్లా మంచి పురోగతి సాధించిందని కలెక్టర్ తెలిపారు. పీఎంఎంవై కింద 3,178 ఖాతాలకు ?63.54 కోట్లు , డిఆర్డిఏ%-%ఎస్ఈ ఆర్ పి ద్వారా స్వయం సహాయక సంఘాలకు ?219.25 కోట్లు , ఎంఈపిఎంఏ%-%ఎస్ హెచ్ జీలకు ?19.29 కోట్లు రుణాలు మంజూరయ్యాయి. అదేవిధంగా , పీఎం ఎస్ వి ఏ నిధి పథకం కింద మూడు విడతల్లో 12,433 దరఖాస్తులు మంజూరవడం సానుకూల అభివృద్ధిగా అభినందించారు. పిఎంఈజీపీ , పీఎం విశ్వకర్మ పథకాల కింద గణనీయమైన దరఖాస్తులు మంజూరైనప్పటికీ , కొంతమంది దరఖాస్తులు బ్యాంకుల్లో పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేస్తూ , “పెండింగ్ కేసులు ఉన్నప్పటికీ జిల్లాలో రుణాల పంపిణీ సానుకూల దిశలో సాగుతోంది. బ్యాంకులు శాఖలు సమన్వయం పెంచితే ఈ పెండెన్సీ త్వరితగతిన అధిగమించవచ్చు” అని కలెక్టర్ విశ్వాసం వ్యక్తం చేశారు. అన్ని బ్యాంకులకు సూచిస్తూ కలెక్టర్ “ప్రతి అర్హులైన వ్యక్తికి ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా కృషి చేయాలి. రైతులకు పంట రుణాలు సమయానికి అందించాలి. రుణాల మంజూరులో పారదర్శకత , వేగం అవసరం. బ్యాంకులు%-%రుణ గ్రహీతల మధ్య సమన్వయం పెంచుకోవాలి. అవసరమైతే ప్రభుత్వ యంత్రాంగం సహకారం అందిస్తుంది” అని తెలిపారు. అదనంగా , స్వయం సహాయక సంఘాల రుణాల రికవరీ తక్కువగా ఉన్న మండలాలైన గుండాల , మోత్కూర్ , అడ్డ గూడూర్ , నారాయణపూర్ మండలాలపై అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజలు మైక్రో ఫైనాన్స్ లో రుణాలు తీసుకోకుండా, బ్యాంకులు సకాలంలో రుణాలు అందించాలని సూచించారు. పిఎంఈజీపి లోన్స్ పెంపుపై జిల్లా పరిశ్రమ శాఖ అధికారులు, బ్యాంకులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు. ప్రజలందరూ తమ పాత ఖాతాలకు రీ కేవైసీ చేసుకోవాలని సూచించారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా సామాజిక ప్రయోజనాలు సాధించడంలో బ్యాంకుల సహకారం కీలకం అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ నాగిరెడ్డి , జిల్లా పరిశ్రమల శాఖ జీఎం రవీందర్ , జిల్లా చేనేత %థ% జౌళి శాఖ అధికారి శ్రీనివాస్ , మెప్మా పీడీ రమేష్ , లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివరామకృష్ణ , ఆర్బీఐ ఏజీఎం లక్ష్మీ శ్రావ్య , నాబార్డ్ డీడీఎం రవీందర్ , యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం కమలాకర్ తోపాటు ప్రభుత్వ అధికారులు , బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఫోటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్ను ఆవిష్కరించిన ఎస్సై నారాయణ గౌడ్...

**చిన్న శంకరం పేట సెప్టెంబర్ 3 (మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫోటోగ్రాఫర్ అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై నారాయణగూడ చేతుల మీదుగా ఫోటో ట్రేడ్ ఎక్స్ పో స్టర్ను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 19 20 21 తేదీలలో జరిగే ఫోటో ఎక్స్పో ను ప్రతి ఫోటోగ్రాఫర్ వినియోగించుకోవాలని నూతన టెక్నాలజీని అందిపుచ్చు కోవాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో నిద్రబోయిన స్వామి, ఆంజనేయులు, కుమ్మరి మహేష్, సిద్ధిరాములు, వెంకన్న, సురేందర్, మల్ల గౌడ్, నాగరాజు, ముంద్రాతి శ్రీనివాస్, బాపని శేఖర్, దయాకర్, అబ్దుల్, నర్సింలు, ప్రభు, తదితరులు పాల్గొన్నారు,

## విద్యార్థులకు వ్యాస రచన పోటీ నిర్వహించిన ఎల్ఐసి



**జహీరాబాద్, సెప్టెంబర్ 3 (మన వార్త):** 69 వ ఎల్ఐసి వారోత్సవా లలో భాగంగా జహీరాబాద్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశా లలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్ఐసి జహీరాబాద్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ పి శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఎల్ఐసి పాలసీ చేయడం ద్వారా కుటుంబ సభ్యులకు ఆర్థిక భరోసా ఉంటుందని అన్నారు. భవిష్యత్తు అవసరాలకు పాలసీ డబ్బులు తోడుగా ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ జె సుధాకర్ రావు, ఎల్ఐసి స్టాఫ్ యూనియన్ జనరల్ సెక్రటరీ అశోక్, విజయ భాస్కర్, బి అశోక్, ఎల్ఐసి లియాఫీ యూనియన్ అధ్యక్షులు ఈ విఠల్ గౌడ్, సభ్యులు టి నర్సింలు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శంకరయ్య, ఉపాధ్యాయులు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా “గణేశుని” నిమజ్జనం వేడుకలు



**–లంబోదర గణేష్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గణనాథుడి ఊరేగింపు...**

**–వేలంపాటలో లడ్డు ప్రసాదాన్ని 41,000...**

**–వేలకు దక్కించుకున్న దేవరాల రాకేష్...**

**మొయినాబాద్ సెప్టెంబర్ 03:(మన వార్త ప్రతినిధి)** మొయినాబాద్ మండలంలోని జేబీఐటి కళాశాల వద్ద లంబోదర గణేష్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన గణేశుడి నిమజ్జనం వేడుకలు ఘనంగా నిర్వహించారు భక్తిశ్రద్ధలతో ఊరేగింపు జరిపారు వేలంపాటలో లడ్డు ప్రసాదాన్ని దేవరాల రాకేష్ 41,000లకు దక్కించుకున్నారు ఈ కార్యక్రమంలో జెబీఐటీ,విజెఐటీ, కళాశాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.......

## సకాలంలో గణేష్ ప్రతిమలను నిమజ్జనానికి




**–ఏసీపి పి.ప్రశాంత్ రెడ్డి...**

**హాసన్ పర్తి సెప్టెంబర్ 03(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం 66వ డివిజన్ హాసన్ పర్తి పెద్దచెరువు లో జరిగే గణేష్ నిమజ్జనానికి సురక్షిత ఏర్పాట్లను కాజీపేట ఏసీపి పి. ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా భ్యారి కేడింగ్, లైటింగ్, క్రేన్ల ఏర్పాట్లను తనిఖీ చేశారు. ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం నిర్వహించేందుకు నిర్వహకులు మద్యం త్రాగి రాకూడదని. ఊరేగింపులు సజావుగా నిర్వహించుకోవాలని ప్రశాంత్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ చేరాలు, ఎస్సై దేవేందర్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల గూడెంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం

మొదటి పేజీ తరువాత...



ముఖ్యమంత్రి ముందుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు బచ్చల నరసమ్మ, రమణల గృహాలను ప్రారంభించి వారితో ముఖాముఖి మాట్లాడారు. అనంతరం సభలో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి స్వంత గృహం కల్పించేందుకు ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారుకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తోందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరయ్యాయని, అందులో 2 లక్షల 5 వేల 297 ఇండ్ల నిర్మాణం వేగవంతంగా కొనసాగుతోందని వివరించారు. ఇప్పటికే 1 లక్ష 5 వేల లబ్ధిదారుల ఖాతాలలో నేరుగా ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సహాయాన్ని జమ చేసినట్లు తెలిపారు. లబ్ధిదారులకు మొత్తం రూ. 5 లక్షలు నాలుగు విడతల్లో మంజూరు చేయనున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతంలో వైఎస్ఆర్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గృహాలు మంజూరైన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆ తర్వాత పది సంవత్సరాల పాటు ఆగిపోయిన ఈ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం మళ్లీ పునరుద్ధరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు కల్పించేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల కోసం సన్నబియ్యం పంపిణీ పథకం తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతోందని ముఖ్యమంత్రి తెలిపారు. నూతన గృహప్రవేశాల సందర్భంగా గ్రామంలో అడుగుపెట్టగానే చిరు జల్లులు కురవడం దేవుని ఆశీర్వాదాలుగా భావిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. బెండలపాడు గ్రామానికి మొత్తం 312 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు ప్రకటించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దామచర్ల బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా చైతన్యానికి మారుపేరు ఇది ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన సమావేశం కాదు.. పేదల గూడెంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం సందర్భంగా ఏర్పాటు చేసుకున్న సభ . ఆనాడు పేదవాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు ఇందిరాగాంధీ రోటీ, కప్డా ఔర్ మకాన్ నినాదం తీసుకున్నారు వైఎస్ హయాంలో పేదోడి సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారు పదేళ్లలో 25 లక్షల ఇండ్లు ఇచ్చిన ఘనత ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానిది హనుమాండ్ల గుడి లేని గూడెం, గ్రామం ఉందేమో కానీ ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవు ఎన్నికల సమయంలో ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చాం ఇందిరమ్మ రాజ్యంలో ఆ హామీని నెరవేరుస్తున్నాం పేదోడి సొంతింటి కల నెరవేర్చాలని గృహ నిర్మాణ శాఖ బాధ్యత పొంగులేటి శ్రీనన్నకు ఇచ్చాం సరిగ్గా పని చేసే మంత్రి ఉండాలని ఆయనకు రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలు అప్పగించాం నా అంచనా తప్పలేదు. ఆయన శాఖలను సమర్థవంతంగా నిర్వహించారు ధరణిని బొందపెట్టి భూభారతిని తెచ్చినా పేదోడి సొంతింటి కలను నిజం చేసినా సమర్థవంతంగా చేశారు పేదోడి సొంతింటి కలను నిజం చేయడంకంటే సంతోషం మాకు ఇంకేం ఉంటుంది పేదరికం మాకు ఎక్స్ కర్షన్ కాదు.. అది మా జీవన విధానం పేదరికాన్ని పారద్రోలడమే మా ప్రభుత్వ లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షం పేదోళ్ల గుండెల్లో ఇందిరమ్మ స్థానం సంపాదించుకున్నారురేషన్ కార్డులు ఇచ్చాం.. రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం లక్ష కోట్లు దోచుకున్నాయన కుటుంబ సభ్యులు ఒకరికొకరు కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటున్నారు బావ, బామ్మర్ది, అన్న చెల్లి ఇంటిల్లిపాది ఎవరికి వారు కత్తులు బల్లాలు తీసుకుని వీపులో పొడుచుకుంటున్నారు ఎంత సంపాదిస్తే ఏం లాభం.. దోపిడీకి సొమ్ము వాళ్ల కుటుంబంలో చిచ్చు పెట్టింది ఉరుము ఉరిమి మంగళం మీద పడ్డట్టు.. వాళ్లు వాళ్లు కొట్టుకుని మన పేర్లు తీసుకున్నరు మేమేదో వాళ్ల వెనక, వీళ్ల వెనక ఉన్నామని అంటున్నారు 2023 లోనే ఆ కాల నాగును కట్టెతో కొట్టి చంపేశా.. ఇప్పుడు ఆ చచ్చిన పామును చంపాల్సిన అవసరం నాకుందా? బీఆరెస్ అనే కాలకూట విషం ఉన్న కాలనాగును ప్రజలు డిసెంబర్ 3, 2023 న బండరాయితో మోది బొంద పెట్టారు. మీ పంపకాల్లో పంచాయతీ వస్తే కుటుంబ పెద్ద దగ్గరకు వెళ్లండి తెగకపోతే కులపెద్ద దగ్గరికి పోండి అక్కడ కూడా తెగకపోతే మంత్రగాడి దగ్గరకు పోండి అంతే తప్ప మీ కుటుంబ పంచాయతీలో మమ్మల్ని లాగకండి మాకు రేషన్ కార్డులు ఇచ్చే పని ఉంది.. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే పని ఉంది.. సన్న బియ్యం ఇచ్చే పని ఉంది. మన తలరాతను మార్చేది విద్య ఒక్కటే.. విద్య మాత్రమే మన జీవితాలను బాగుచేస్తుంది 20 వేల కోట్లు పాఠశాలల నిర్మాణానికి ఖర్చు చేస్తున్నాం 100 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం ప్రతీ నియోజకవర్గంలో ఒక ఏటీసీ ఏర్పాటు చేసే బాధ్యత నాది చదువుకోండి.. చదువుకు ఏం కావాలో నన్ను అడగండి ఎవరో సాయం చేయాలని ఎదురుచూసే స్థాయి నుంచి ఒకరికి సహాయం చేసే స్థాయికి ఎదగాలి ఆ స్థాయికి ఎదగాలంటే చదువుకోవాలి కీలక శాఖలన్నీ ఖమ్మం జిల్లాలోనే ఉన్నాయి ఖమ్మం జిల్లా ప్రాధాన్యత ఎప్పుడూ తగ్గదు పదేళ్లు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఉంటుంది.. పేదోడి సొంతింటి కలను నిజం చేస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి. గౌతమ్ ఐఏఎస్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాహుల్, ట్రైనింగ్ కలెక్టర్ సౌరభ్ శర్మ తదితర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి లబ్ధిదారులతో సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.

## పలు గణేష్ మండపాల వద్ద పూజలు చేసిన ప్రభుత్వ విప్...



**–ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం రోజు పలు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. బీసీ కాలని గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని వచ్చిన భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. మీ సందర్భంగా పలు గణేష్ మండపాల నిర్వహకులు ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్యకు శాలివాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పలు గణేష్ మండపాల నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పక్కగా ఉద్యోగుల హాజరు పక్కదారి..




**– పనిచేయని బయోమెట్రిక్ పరికరం...**

**జమ్మికుంట, సెప్టెంబర్ 03( మన వార్త ప్రతినిధి):** అధికారుల అలసత్వాన్ని నివారించడానికి ప్రభుత్వ కార్యాలయాలలో హాజరు వేసే విధానం బయోమెట్రిక్ లేదా ఫేషియల్ రికగ్నిషన్ సిస్టంల ద్వారా జరుగుతుంది. అదేవిధంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బయోమెట్రిక్ పరికరాన్ని ఏర్పాటు చేశారు. వైద్యులు సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఏర్పాటు చేశారు. కానీ కొన్ని నెలలుగా ఆసుపత్రిలోని బయోమెట్రిక్ పరికరం పనిచేయడం లేదు దీనితో వైద్యులు సమయపాలన పటించకుండా అలసత్వం వహిస్తున్నారు. ఆసుపత్రి ముఖద్వారం వరకు వచ్చి సెల్ఫీ ఫోటో దిగి ఉన్నతాధికారులకు పంపి హాజరైనట్లు వ్యవహరిస్తున్నారు. వేళల్లో జీతాలు తీసుకుంటూ విధులు నిర్వర్తిస్తున్నట్లు అధికారులను ప్రభుత్వాన్ని మోసంచేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి బయోమెట్రిక్ నూతన పరికరాన్ని ఏర్పాటు చేయాలని,లేదా ఫెష్ రికగ్నేజేషన్ అటెండెన్స్ విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రజలు,రోగులు కోరుతున్నారు.

# కెసిఆర్ వదిలిన బాణం కవిత



**–కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి......**

**హసన్ పర్తి సెప్టెంబర్ 03(మనవార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు అవినీతి చేసి వచ్చిన డబ్బులను తండ్రి కెసిఆర్ బిడ్డ కవిత, కేటీఆర్ బావ హరీష్ రావు, సంతోష్ కుమార్ దోపిడీ చేసి ఇప్పుడు పంపకాల్లో విభేదాలు వచ్చి బహిరంగ విమర్శలు చేసుకుంటున్నారని విమ?ర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జైలుకు వెళ్దామని భయంతో రాష్ట్ర ప్రజల మీడియా దృష్టిని మళ్లించడానికి కేసీఆర్,కవిత కలిసి కొత్త డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజలు ఎప్పుడో శాశ్వతంగా సస్పెండ్ చేశారని అన్నారు.. త్వరలో కెసిఆర్ కుటుంబం మొత్తం జైలుకు వెళ్లడం ఖాయమని తెలిపారు. కవిత వాక్యలను కేంద్ర ప్రభుత్వం సిబిఐ సుమోటగా స్వీకరించి వారిని జైలుకి పంపవలసిందిగా కోరారు.

## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బండ వేణు మిత్ర బృందం



**వేములవాడ సెప్టెంబర్ 03 ( మన వార్త ప్రతినిధి)**

వేములవాడ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వికలాంగుల అధ్యక్షులు ఓదెల నరేష్ పుట్టినరోజు సందర్భంగా బండ వేణు మిత్ర బృందం ఓదెల నరేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం కేక్ కట్ చేసి శాలువాతో సన్మానం చేసి ఫోటో ఫ్రేమ్ ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఓదెల నరేష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా బండ వేణు మిత్ర బృందం కోరుకున్నది ఈ పుట్టినరోజు వేడుకలలో రియల్ ఎస్టేట్ వ్యాపారి బండ వేణు, సింహాచలంహరీష్, రాజన్న సిరిసిల్ల జిల్లా స్టార్ త్రినేత్రం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చేకుర్తి నవీన్ పటేల్, మన వార్త జిల్లా ఇన్చార్జి దెబ్బటి ప్రవీణ్, అనిల్, టీ గ్యారేజ్ ప్రవీణ్, మిత్రులు పాల్గొన్నారు

## సంకల్ప అవగాహన కార్యక్రమాలను కట్టుదిట్టంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్–03 ( మన వార్త ప్రతినిధి)**

సంకల్ప అవగాహన కార్యక్రమాలను కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో మహిళల అభ్యున్నతి పై సంకల్ప్ పేరిట 10 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహణ పై ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సెప్టెంబర్ 2 నుంచి సెప్టెంబర్ 12 వరకు 10 రోజుల పాటు సంకల్ప్ హెచ్.ఈ.డబ్ల్యూ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను సిరిసిల్ల జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పి.సి.పి.ఎన్.డి.టి యాక్ట్, మహిళల సంరక్షణ కోసం ఉన్న చట్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల సంక్షేమం అభివృద్ధి కోసం రూపొందించిన పథకాలు, కార్యక్రమాలు ఇందిరా మహిళా శక్తి , అందుతున్న వివిధ ఉపాధి అవకాశాలపై 500 మంది మహిళలతో అవగాహన కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. మహిళలకు అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు లీగల్ క్లినిక్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఉన్నత చదువులు, నైపుణ్య శిక్షణ పొందుతున్న మహిళలతో సెల్ఫీ తీసుకుంటూ సామాజిక సమాజంలో మహిళ అభివృద్ధి గురించి ప్రచారం చేయాలని అన్నారు. బాలికలలో అనేమియా నిర్మూలన, మహిళలలో క్యాన్సర్ త్వరగా గుర్తింపు నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై పాఠశాలలు కళాశాలలో కమ్యూనిటీ ప్లేసెస్ లో అవగాహన కార్యక్రమాలు జరపాలని అన్నారు. పోస్కో యాక్ట్ గురించి అందరికీ తెలిసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మిరాజం, డి.ఆర్.డి.ఓ శేషాద్రి డిఈఓ వినోద్ కుమార్ డిపిఓ షరీఫుద్దీన్ డిఎం హెచ్ ఓ డాక్టర్ రజిత, సఖి సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గోన్నారు.

# ఆశ్రమ పాఠశాలలోని దివ్యంగులకు భోజనం వితరణ



**జమ్మికుంట, సెప్టెంబర్ 03( మన వార్త ప్రతినిధి):** వినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకొని, జమ్మికుంట పట్టణంలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎలుక దేవేందర్ రెడ్డి, డాక్టర్ ఆకుల శ్రీనివాస్ లు మానసిక ఆశ్రమంలోని దివ్యంగా పిల్లలకు ఒక పూట భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆశ్రమంలోని దివ్యాంగ పిల్లలందరికీ భోజనం ఏర్పాటు చేయడం మాకు చాలా ఆనందంగా ఉందని ఆశ్రమానికి తగినటువంటి సహకారాలు అందిస్తామని ఆసుపత్రి యాజమాన్యం ఈ సందర్భంగా తెలిపారు.

## సహస్ర ఫౌండేషన్ ఛైర్మన్ రాకేష్ దంపతులను అభినందించిన నాయిని భరత్



**వరంగల్ సెప్టెంబర్ 03(మనవార్త ప్రతినిధి):** సహస్ర ఫౌండేషన్ ద్వారా ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు వివిధ రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ రోజుకు దాదాపు 500 మందికి భోజనం పంపిణీ చేస్తున్న సహస్ర ఫౌండేషన్ ను అభినందిస్తూ ఫౌండర్ రాకేష్ దంపతులను బుధవారం 16వ డివిజన్ ధర్మారంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నాయిని భరత్ వారి నివాసం లో అభినందించి సమాజంలో ఇంకా ఎన్నో సేవలు పేదలకు అందజేయాలని సూచించారు.

# ఓటీటీలోకి కన్నప్ప వచ్చేస్తున్నాడు



మంచు ఫ్యామిలీకి ఎంతో ప్రతిష్టాత్మకమైన చిత్రం.. 'కన్నప్ప'. ఈ సినిమా తీయడానికి పుష్కర కాలం క్రితమే సన్నాహాలు మొదలుపెట్టాడు మంచు విష్ణు. కొడుకు కలల సినిమాకు మోహన్ బాబు ఇవ్వాల్సిన సహకారం అంతా ఇచ్చారు. మేకింగ్ ఆలస్యమై.. రిలీజ్ వాయిదాల మీద వాయిదాలు పడి.. చివరికి జూన్ నెలాఖర్లో ప్రేక్షకుల ముందుకు వచ్చిందీ సినిమా. రూ.200 కోట్లకు పైగా బడ్జెట్ పెట్టి తీసిన ఈ సినిమా తొలి వీకెండ్లో ప్రేక్షకుల నుంచి మంచి స్పందనే తెచ్చుకుంది కానీ.. తర్వాత నిలబడలేకపోయింది. రిలీజ్ ముంగిట ఈ సినిమా ఓటీటీ, శాటిలైట్ హక్కులను సైతం మంచు విష్ణు అమ్మలేదు. కట్ చేస్తే కన్నప్ప రిలీజ్ తర్వాత మిగతా సినిమాల్లా నెల రోజుల్లో ఓటీటీలోకి రాలేదు.విడుదలైన మూడు నెలల తర్వాత కానీ ఆ చిత్రానికి ఓటీటీ డీల్ ఖరారు కాలేదు. హక్కులను ఎంత మొత్తానికి అమ్మారు అన్నది క్లారిటీ లేదు కానీ.. కన్నప్ప స్ట్రీమింగ్ డేట్ మాత్రం వచ్చేసింది. సెప్టెంబరు 4 నుంచి స్ట్రీమింగ్ జెయింట్ అమేజాన్ ప్రైమ్‌లో ఈ సినిమా డిజిటల్‌గా విడుదల కానుంది. అతిథి పాత్రే అయినప్పటికీ ప్రభాస్ నటించిన సినిమా కావడంతో ఈ సినిమాను థియేటర్లలో మిస్సయిన వాళ్లు ఓటీటీలో చూడాలని ఎదురు చూస్తున్నారు. సినిమాకు యావరేజ్ టాక్ రావడం, క్లైమాక్స్ అద్భుతమని, మంచు విష్ణు కెరీర్ బెస్ట్ పెర్ఫామెన్స్ అని టాక్ వచ్చిన నేపథ్యంలో ఓటీటీలో ఈ సినిమాను ఎంతమంది చూస్తారో వేచి చూడాలి. ఈ రోజుల్లో పెద్ద సినిమాలన్నీ విడుదలకు ముందే డిజిటల్ డీల్స్ ఖరారు చేసుకుంటున్నాయి. కానీ కన్నప్పకు మాత్రం అలా జరగలేదు. అలా అని ఆ సినిమాకు ఆఫర్లు రాలేదని కాదు. విడుదల ముంగిట కొన్ని ఓటీటీ సంస్థలతో అతను సంప్రదింపులు జరిపాడు. ఐతే ఒక ప్రముఖ ఓటీటీ సంస్థ కోట్ చేసిన రేటు నచ్చక.. హిట్టు కొట్టి ఆ తర్వాత డీల్ మాట్లాడతానంటూ ఛాలెంజ్ చేసిన విషయాన్ని విష్ణునే స్వయంగా వెల్లడించాడు. బహుశా అది అమేజాన్ ప్రైమే కావవచ్చేమో. మరి విడుదలకు ముందు వాళ్లెంత కోట్ చేశారో.. ఇప్పుడు ఈ రేటుకు విష్ణు సినిమాను అమ్మాడో?

# సియా కప్‌కు ముందు టీమిండియా నంబర్?



ఐసీసీ టీ20 ఇంటర్నేషనల్ ర్యాంకింగ్స్‌లో భారత్ ఆధిపత్యం కొనసాగుతోంది. భారత్ కేవలం ఆసియాలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా కూడా టీ20 క్రికెట్‌లో నంబర్ వన్ స్థానంలో ఉంది. టీమిండియా 217 రేటింగ్ పాయింట్‌లతో ఐసీసీ టీ20 ఇంటర్నేషనల్ టీమ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉంది. ఆసియా కప్ 2025 టోర్నమెంట్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 28న జరుగుతుంది. ఈసారి ఆసియా కప్‌లో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొంటాయి. అందులో ఏడు దేశాలు ఇప్పటికే తమ జట్లను ప్రకటించాయి. యూఏఈ మాత్రమే ఇంకా తమ జట్టును ప్రకటించలేదు. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. ఐసీసీ టీ20 అంతర్జాతీయ ర్యాంకింగ్స్‌లో టీమిండియా ఆధిపత్యం కొనసాగుతోంది. భారత జట్టు ఆసియాలో మాత్రమే కాకుండా, ప్రపంచంలోని అన్ని దేశాలలో టీ20 క్రికెట్‌లో నంబర్ వన్ స్థానంలో ఉంది. టీమిండియా 271 రేటింగ్ పాయింట్‌లతో ఐసీసీ టీ20 అంతర్జాతీయ జట్టు ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉంది. 2024 టీ20 ప్రపంచ కప్ గెలిచి, టీమిండియా ఈ ఫార్మాట్‌లో ఛాంపియన్ అని ప్రపంచానికి చాటింది. ఈ ప్రపంచ కప్ తర్వాత రోహిత్ శర్మ రిటైర్ కావడంతో, సూర్యకుమార్ యాదవ్ జట్టు కెప్టెన్‌గా బాధ్యతలు అందుకున్నాడు.

# నిర్మాణ సంస్థను మూసేస్తున్న దర్శకుడు



ప్రమాణాలు పడిపోయిన తమిళ ఫిలిం ఇండస్ట్రీలో గత రెండు దశాబ్దాల్లో వచ్చిన మేటి దర్శకుల్లో ఒకడిగా వెట్రిమారన్‌ను చెప్పొచ్చు. తొలి చిత్రం 'పొల్లాదవన్'తో మొదలుపెడితే ఆడుగళం, విసారణై, వడ చెన్నై అసురన్, విడుదల.. ఇలా వెట్రిమారన్ ప్రతి చిత్రం ఒక కళాఖండమే. దర్శకుడిగా మంచి పేరు వచ్చాక అతను నిర్మాతగా కూడా మారాడు. గ్రాస్ రూట్ ఫిలిమ్ కంపెనీ సంస్థలో రెండంకెల సంఖ్యలో సినిమాలు నిర్మించాడు. ఈ సంస్థలో వచ్చిన సినిమాలు చాలా వరకు హిట్లే. అయినా సరే.. వెట్రిమారన్ తన ప్రొడక్షన్ హౌస్‌ను మూసేయాలనే కఠిన నిర్ణయం తీసుకోవడం గమనార్హం. నిర్మాతగా ఒత్తిడిని తట్టుకోవడం కష్టంగా ఉందని.. అందుకే ప్రొడక్షన్ ఆపేస్తున్నానని అతను ప్రకటించాడు. వెట్రిమారన్ సంస్థ నుంచి రానున్న చివరి చిత్రం.. బ్యాడ్ గర్ల్. ఆ చిత్రం సెప్టెంబరు 5న రిలీజ్ కాబోతోంది.వెట్రిమారన్ తన ప్రొడక్షన్లో కొన్ని రెవల్యూషనరీ ఫిలిమ్స్ నిర్మించాడు. వాటి వల్ల వివాదాలు తప్పలేదు. ముఖ్యంగా ఒక టీనేజీ అమ్మాయి రొమాంటిక్ ఫాంటసీల చుట్టూ తిరిగే 'బ్యాడ్ గర్ల్' ప్రోమోలు తీవ్ర విమర్శలకు దారి తీసి.. విడుదల బాగా ఆలస్యం అయింది. మరోవైపు ఆండ్రియా జెరెమీ ప్రధాన పాత్ర పోషించిన 'మానుషి' మరింత వివాదాస్పదమైంది. ఆ సినిమాపై యాంటీ నేషనల్ ముద్ర పడడంతో విడుదలకు అడ్డంకులు తప్పలేదు. కోర్టు కేసుల్లో చిక్కుకున్న సెన్సార్ బోర్డు ఆ సినిమాకు క్లియరెన్స్ ఇవ్వలేదు. ఈ రెండు చిత్రాలూ వెట్రిమారన్‌ను తీవ్ర ఇబ్బందులకు గురి చేశాయి. ఆర్థికంగా తలెత్తే ఇబ్బందులకు తోడు దర్శకుడిగా ఆయన చేసే సినిమాల మీద వీటి ప్రభావం పడుతోంది. అందుకే ఈ తలనొప్పులన్నీ ఎందుకు అని ఆయన తన నిర్మాణ సంస్థనే మూసేస్తున్నట్లు ప్రకటించాడు. త్వరలో శింబుతో వెట్రి 'వడ చెన్నై' తరహా రా అండ్ రస్టిక్ ఫిలిం తీయబోతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే.

# కొత్త స్పాన్సర్ కోసం బీసీసీఐ బిడ్స్..!




టీమిండియా లీడ్ స్పాన్సర్‌గా డ్రీమ్11 తప్పుకోవడంతో కొత్త స్పాన్సర్ కోసం బీసీసీఐ ప్రయత్నిస్తోంది. దీని కోసం ప్రముఖ కంపెనీల నుంచి బిడ్లు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించింది. ఆసక్తి ఉన్న సంస్థలు సెప్టెంబరు 16లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. కేంద్ర ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు తీసుకొచ్చి ఫాంటసీ స్పోర్ట్స్‌ను నిషేధించడంతో డ్రీమ్11 భారీగా నష్టపోయింది. ఈ క్రమంలోనే టీమిండియా స్పాన్సర్‌షిప్ నుంచి కూడా తప్పుకుంది. దీంతో ఆసియా కప్‌లో స్పాన్సర్ లేకుండానే టీమిండియా ఆడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అందుకని ఈ విషయంలో తొందరపడకూడదని బీసీసీఐ ఏపెక్స్ కౌన్సిల్ సమావేశంలో నిర్ణయించినట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. అయితే సెప్టెంబరు 30 నుంచి భారత మహిళల వన్డే వరల్డ్ కప్ ప్రారంభం కానున్న నేపథ్యంలో.. ఆ సమయానికల్లా కొత్త స్పాన్సర్‌ను పట్టేయాలని బీసీసీఐ భావిస్తోంది. 2027 పురుషుల వన్డే వరల్డ్ కప్ వరకైనా ఈ కొత్త స్పాన్సర్‌షిప్ కొనసాగేలా బీసీసీఐ ప్లాన్ చేస్తోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం డ్రీమ్11 లేదా మరే ఇతర గేమింగ్ కంపెనీలతో బీసీసీఐ ఎలాంటి స్పాన్సర్‌షిప్ డీల్ కొనసాగించలేదని బీసీసీఐ సెక్రటరీ దేవాజిత్ సైకియా చెప్పారు. అందుకే కొత్త స్పాన్సర్ కోసం బిడ్‌లు ఓపెన్ చేసినట్లు వెల్లడించారు. బీసీసీఐ నిబంధనల ప్రకారం, టీమిండియా స్పాన్సర్‌షిప్ కోసం బిడ్లు వేసే కంపెనీలకు చివరి మూడు సంవత్సరాల్లో కనీసం రూ.300 కోట్ల టర్నోవర్ ఉండాలి. లేదా మూడేళ్లుగా కంపెనీ నెట్ వర్త్ రూ.300 కోట్లపైన ఉండాలి. బీసీసీఐ నిబంధనలతో కన్‌ఫ్లిక్ట్ ఆఫ్ ఇంట్రస్ట్ ఉండకూడదు. ఫ్రాడ్, ఆర్థిక నేరాలు వంటి క్రిమినల్ కేసులు ఉండకూడదు. రెండేళ్ల కన్నా ఎక్కువ జైలుశిక్ష పడే ఎలాంటి కేసు ఉండకూడదు. విల్‌ఫుల్ డిఫాల్టర్‌గా ఆర్బీఐ భావించకూడదు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

# క్రైస్తవ మైనార్టీ సమస్యల పరిష్కారానికి చర్యలు




**-తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్....**

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్-03 ( మన వార్త ప్రతినిధి )** క్రైస్తవ మైనార్టీ సమస్యల పరిష్కారానికి అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు.బుధవారం క్రైస్తవ సంక్షేమం పై తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పాస్టర్ లతో సమావేశం నిర్వహించారు.క్రైస్తవ బరియల్ గ్రౌండ్స్ అభివృద్ధి, భూ కేటాయింపు, చర్చి నిర్మాణ అనుమతులు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, క్రైస్తవ మైనారిటీలకు కుల ధ్రువీకరణ పత్రాల పంపిణీ, పీఎం 15 పాయింట్ ప్రోగ్రాం పై చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ, క్రైస్తవ సోదరుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవ సోదరులకు ఉన్న ప్రతి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్ట చర్యలు తీసుకుంటుందని అన్నారు. క్రైస్తవ సోదరులకు ఏవైనా సమస్యలు ఉంటే సోమవారం జరిగే ప్రధాని కార్యక్రమంలో సమర్పించాలని, ప్రాధాన్యత అంశంగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 571 అనుసరించి అవకాశం మేరకు భూ కేటాయింపులు చేయడం జరుగుతుందని అన్నారు. క్రైస్తవ సోదరులకు భూ సమస్యలు ఏమైనా ఉంటే సంబంధిత లింకు డాక్యుమెంట్స్ సమర్పిస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. చర్చీల నిర్మాణానికి నిబంధనల ప్రకారం అవసరమైన అనుమతులు 15 రోజుల లోగా జారీ చేయడం జరుగుతుందని అన్నారు. కుల ధ్రువీకరణ పత్రం 15 రోజులలో మీసేవ యాక్ట్ సిటీజన్ చార్టర్ ప్రకారం జారీ చేస్తామని అన్నారు. చర్చిల నిర్మాణానికి ఆన్లైన్లో అన్ని పర్మిషన్లు తీసుకున్న తర్వాత పనులు మొదలు పెట్టాలని అన్నారు ఎస్సీ కార్పొరేషన్ కింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందిస్తామని అన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవకాశం మేరకు పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రుణాలకు క్రిస్టియన్ మతం తీసుకున్న వారు అందరూ అర్హులు అవుతారని అన్నారు.సమావేశంలో పాల్గొన్న పాస్టర్స్ మాట్లాడుతూ జిల్లాలో క్రైస్తవుల కోసం స్మశాన వాటిక , కమ్యూనిటీ హాల్స్, చర్చిల నిర్మాణానికి అనువైన స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో వేములవాడ ఆర్డీవో రాధాబాయి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎం. ఏ.భారతి జిల్లాలోని పాస్టర్స్ సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై జమ్మికుంటలో ఆగనున్న దక్షిణ్, రాయపూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైళ్లు

**- బండి సంజయ్ విజప్తి మేరకు రైలును ఆపేందుకు రైల్వేశాఖ నిర్ణయం...**
**- కేంద్ర మంత్రి, రైల్వే శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపిన బండి సంజయ్...**



**జమ్మికుంట, సెప్టెంబర్ 03( మన వార్త ప్రతినిధి):** హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలకు మరో మూడు రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. హైదరాబాద్ నుండి హజ్రత్ నిజాముద్దీన్ (దక్షిణ్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ ట్రైన్ నెంబర్ 12721), హజ్రత్ నిజాముద్దీన్ నుండి హైదరాబాద్ (ట్రైన్ నెంబర్ 12722), సికింద్రాబాద్ నుండి రాయపూర్ వరకు (రాయపూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్, ట్రైన్ నెంబర్ 12771) రైళ్లు ఇకపై జమ్మికుంటలో ఆగనున్నాయి. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో రైల్వే శాఖ ఈ నిర్ణయం తీసుకుంది.హైదరాబాద్ నుండి హజ్రత్ నిజాముద్దీన్ బయలుదేరే రైలు అర్ధరాత్రి 1.34 నిమిషాలకు జమ్మికుంటకు చేరుకుంటుంది. ఒక నిమిషం తరువాత జమ్మికుంట నుండి బయలుదేరుతుంది. తిరిగి హజ్రత్ నిజాముద్దీన్ నుండి హైదరాబాద్ వెళ్లే రైలు రాత్రి 11.19 గంటలకు జమ్మికుంటలో ఆగుతుంది. ఒక నిమిషం తరువాత తిరిగి హైదరాబాద్ బయలుదేరుతుది. అట్లాగే సికింద్రాబాద్ నుండి రాయపూర్ వెళ్లే రైలు రాత్రి 1.04 నిమిషాలకు జమ్మికుంటలో ఆగుతుంది. ఒక నిమిషం తరువాత రాయపూర్ బయలుదేరుతుంది. ఈ మూడు రైళ్లు ఏ రోజు నుండి జమ్మికుంటలో ఆగుతాయనే విషయాన్ని ఒకటి, రెండ్రోజుల్లో దక్షిణ మధ్య రైల్వే శాఖ నోటిఫికేషన్ జారీ చేయనుంది. వాస్తవానికి గతంలో ఈ రై ఎక్స్ ప్రెస్ ను జమ్మికుంటలో ఆపేలా చర్యలు తీసుకోవాలని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు గత కొన్నేళ్లుగా కోరుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పలుమార్లు కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. సాధ్యాసాధ్యాలపై రైల్వే శాఖ ఉన్నతాధికారులతో చర్చించారు. రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో స్వయంగా మాట్లాడారు. తప్పనిసరిగా జమ్మికుంటలో ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన రైల్వేశాఖ తాజాగా ఈ మూడు రైళ్లను జమ్మికుంటలో ఆపాలని నిర్ణయిస్తూ కేంద్ర మంత్రి కార్యాలయానికి సమాచారమిచ్చారు.రైల్వే శాఖ నిర్ణయంపట్ల బండి సంజయ్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైల్వే శాఖ అధికారులకు క్రుతజతలు చెప్పారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రయాణీకులకు ఎంతో ప్రయోజనం కలుగనుందని పేర్కొన్నారు. మరోవైపు జమ్మికుంట మీదుగా ఆయా ప్రాంతాలకు ప్రయాణించే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు బండి సంజయ్ కుమార్ కు ధన్యవాదాలు చెబుతూ ఫోన్లు వస్తున్నాయి.

## ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం

**చేగుంట సెప్టెంబర్ 3 (మన వార్తా ప్రతినిధి)** మండల కేంద్రంలో ఆరెకటికే సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద స్థానిక మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మంచి కట్ల శ్రీనివాస్ గుప్తా



సహకారంతో అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు, చేగుంట సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మంచి కట్ల శ్రీనివాస్ గుప్త చేతులమీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వినాయకుని పెట్టి అన్నదానం చేస్తున్నారనీ. వారికి విగ్నేశ్వరుడు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉంచాలని ఆ దేవుని కోరుకుంటున్నాను మళ్ళీ వచ్చే సంవత్సరం ఇంతకంటే మంచిగా పెద్ద ఎత్తున గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని కోరుకుంటున్నాను అని అన్నారు.చేగుంట మండల ప్రజలను సుఖ సంతోషాలతో ఉంచాలని కోరుకుంటున్నాను అని అన్నారు, ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మీ అందరి దయ ఉంటే మళ్లీ వచ్చే సంవత్సరం ఇంతకంటే ఘనంగా కార్య క్రమాలను నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గుప్తా, తో పాటు ఆరెకటికి సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు హరిలాల్, కోశాధికారి హిర లాల్, కార్యదర్శి గోపి కృష్ణ, సంఘ సభ్యులు కోయల్ కర్ రాజేష్ సురేష్ కన్యలాల్, రమేష్, మనీ, చింటూ, లోకేష్, శంకర్,శ్రీకాంత్,విగ్నేష్ పెంటోజి, ప్రభాస్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కొరత పాల్వంచలో బిఆర్ఎస్ ధర్నా




**పాల్వంచ, సెప్టెంబర్ 3 (మన వార్త ప్రతినిధి)** రైతులకు సరిపడా యూరియా అందించడంలో విఫలమైన సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని పాల్వంచ బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయం వద్ద మంగళవారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించాయి. రైతులు గత 15 రోజులుగా నాట్లు వేసుకుని యూరియా కోసం పడిగాపులు కాస్తున్నా సరిపడా యూరియా అందడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్ మాట్లాడుతూ 2014 నుండి 2023 వరకు కేసీఆర్ పాలనలో ఎప్పుడూ యూరియా కొరత రాలేదని, కేసీఆర్ ముందు చూపుతో కేంద్రం నుండి అవసరమైన యూరియా తెప్పించేవారని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తోందని, సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ చుట్టాలు చేస్తూ రైతుల పట్ల పట్టించుకోవడంలేదని తీవ్రంగా విమర్శించారు.2004-2014లో కాంగ్రెస్ హయాంలో రైతులు యూరియా కోసం బారులు తీరాల్సి వచ్చిందని, అప్పట్లో ఖమ్మంలో రైతులపై కాల్పులు జరిపిన దాఖలాలు ఉన్నాయని వారు విమర్శించారు. మళ్లీ అలాంటి పరిస్థితులు వస్తున్నాయని పేర్కొన్నారు.తక్షణమే కేంద్రంతో మాట్లాడి రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని, లేకపోతే సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రైతుల గోసను కొనసాగిస్తే సొసైటీ కార్యాలయాలు, వ్యవసాయ అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాలేరు సింధుతపస్వి, భూక్య చందు నాయక్, సంగ్లోత్ రంజిత్, కొత్తచెరువు హర్షవర్ధన్, పూజల ప్రసాద్, కొట్టే రాఘవేంద్ర, పోసారపు అరుణ్, కాలేరు అఖిల్ మహర్షి, మహమ్మద్ నయీమ్, కందుకూరి నరేష్, కందుకూరి సునీత, అజ్మీరా ముఖేష్, దాసరి సురేష్, నడిగట్ల రంజిత్, షేక్ షరీఫ్, యాంద్రాతి రాజేష్, వరపర్ల జీవన్, ఆర్.అభి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి శ్రీరామ్



**చిన్న శంకరంపేట ,సెప్టెంబర్ 3 (మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరం మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఇటీవల కురిసిన వర్షాలకు ఆరోగ్య కేంద్ర భవనం పైకప్పు నుండి వాటర్ లీకేజ్ మరమ్మతలను చేయించుకోవాలని సిబ్బందికి సూచించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో జ్వరం సర్వే కొనసాగించాలని, డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది సహకారంతో కార్యక్రమాన్ని కొనసాగించాలని తెలిపారు, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండే విధంగా అవగాహన కల్పించాలని, ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ రవిప్రసాద్, సిహెచ్ఓ యాదగిరిరావు, ఎమ్మెల్ హెచ్పి డాక్టర్ హారిక, సూపర్వైజర్ బుజ్జి, ల్యాబ్ టెక్నీషియన్ నర్సింలు, నర్సింగ్ ఆఫీసర్ అనిత,ఫార్మసిస్ట్ రవి, ఏఎన్ఎం రజిత తదితరులు పాల్గొన్నారు.

# లివర్ ఆరోగ్యానికి బెస్ట్ డీటాక్స్ డ్రింక్స్..



గోరువెచ్చని నీటిలో నిమ్మకాయను పిండుకొని త్రాగడం కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సులభమైన మార్గం. నిమ్మకాయలో విటమిన్ సి ఉంటుంది, ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. ఇది కాలేయాన్ని శుభ్రపరచడానికి, పిత్తాన్ని ఉత్పత్తి చేయడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో నిమ్మకాయ నీరు త్రాగడం వల్ల కాలేయ నిర్విషీకరణతో పాటు మీ జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుంది. గ్రీన్ టీ: గ్రీన్ టీలో కాటెచిన్ అనే యాంటీఆక్సిడెంట్ ఉంటుంది, ఇది కాలేయ కణాలను రక్షిస్తుంది. దీన్ని రోజూ తీసుకుంటే, కాలేయ ఎంజైమ్‌లు బాగా పనిచేస్తాయి అలాగే ఇది కాలేయంలో కొవ్వు పేరుకుపోకుండా చూసుకుంటుంది. బీట్‌రూట్ రసం: తాజా బీట్‌రూట్ రసం వారానికి రెండు-మూడు సార్లు తాగడం వల్ల మీ కాలేయం బలపడుతుంది. అలాగే పేగు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. కాలేయం, పేగులు ఒకదానితో ఒకటి అనుసంధానించబడి ఉంటాయి. కాబట్టి బీట్‌రూట్ రసం ఈ రెండింటికీ ప్రయోజనకరంగా ఉంటుంది. పసుపు టీ: పసుపుతో తయారుచేసిన టీ కాలేయానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ఉండే కర్కుమిన్ అనే మూలకం కాలేయం వాపును తగ్గిస్తుంది. అలాగే ఇది యాంటీఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. పసుపు కాలేయం పిత్తాన్ని ఉత్పత్తి చేయడానికి, చెడు కణాలను రిపేర్ చేయడానికి సహాయపడుతుంది. అలాగే హానికరమైన పదార్థాల నుండి కాలేయాన్ని రక్షిస్తుంది. అల్లం-పుదీనా నీరు: అల్లం, పుదీనాను మరిగించి తయారు చేసిన ఈ పానీయం ఆరోగ్యానికి అనేక రకాలుగా ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో ఉండే అల్లం కాలేయ వాపును తగ్గిస్తుంది. పుదీనా జీర్ణక్రియ, పిత్త ఉత్పత్తికి సహాయపడుతుంది. అలాగే ఈ రెండింటిని కలిపి తీసుకోవడం వల్ల ఇవి శరీరం నుంచి విషాన్ని తొలగించడంలో సహాయపడతాయి.